
నల్లగొండ

# వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 28, అక్టోబర్ 2024 16 పేజీలు



## సుడా ఏర్పాటుకు నోటిఫికేషన్

మౌలిక వసతుల కల్పనకు చర్యలు

సుడా పరిధిలోకి ఐదు మున్సిపాలిటీలు 264 గ్రామాలు

ఉత్తర్వులు జారీ చేసిన పురపాలక శాఖ

మరింత అభివృద్ధికి అవకాశం

8వ పేజీలో...





2వ పేజీలో...

# ప్రజా మద్దతుకు పడుతున్న.. అడుగులు

ప్రజల్లో చిగురిస్తున్న కొత్త ఆశలు

చైతన్యయాత్రలకు విశేష స్పందన

భువనగిరి, ప్రభాతవార్త :

మూసీ పునర్జీవన కోసం ప్రభుత్వం చేపడుతున్న ప్రక్షాళన కార్యక్రమానికి ప్రజా మద్దతు కూడగట్టేందుకు భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆలేరు, భువనగిరి, నకిరేకల్, తుంగతుర్తి ఎమ్మెల్యేలు బీర్ల అయిలయ్య, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, వేముల వీరేశం, మందుల సామ్యేలు చేపట్టిన ప్రజా చైతన్య యాత్రకు ప్రజల



2 లో..

# యథేచ్ఛగా ఇసుక రవాణా

వేసవిలో రైతులకు శాపంగా మారనున్న పాలేరు వాగు

నూతనకల్, ప్రభాతవార్త: మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని తాళ్ల సింగారం,వెంకేపల్లి, మాచినపల్లి, బికుమల్ల గ్రామాలలో జోరుగా ఇసుక దందా కొనసాగుతోంది. మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల గుండా పాలేరు వాగు ప్రవహిస్తూఉండటం ఆయా గ్రామాలలోని ఇసుక దందా దళారులకు సొమ్ము చేసుకోవడానికి నిలయంగా మారింది పాలేరువాగు. ఇసుకను తరలించడానికి ప్రభుత్వం ఎలాంటి అనుమతులు ఇవ్వనప్పటికీ ఇసుక దళారులు మాత్రం జోరుగా తమ దందాను రాత్రికి రాత్రి కొనసాగిస్తున్నారు.



# పత్తి రైతు.. పరేషాన్

ప్రభాతవార్త, సూర్యాపేట :

వాతావరణ పరిస్థితులు పత్తి రైతులను మరోసారి నష్టాల్లోకి నెట్టి వేస్తుంది. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టించి పత్తి పండించిన రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది.

మద్దతు ధర కేంద్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికి వ్యాపారులు ధర తగ్గించి కొనుగోలు చేస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పెట్టిన పెట్టుబడి పుడక నష్టపోయే ప్రమాదం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తేమ శాతం

2 లో..



శాపంగా మారిన తేమ

తేమశాతం

సవరించాలని డిమాండ్


ఆరుగాలం కష్టించినా దక్కని మద్దతు ధర

అధిక వర్షాలు తెచ్చిన తంట

పత్తి రైతులను ముంచిన వాతావరణ పరిస్థితులు

నిబంధనల ప్రకారమే మద్దతు ధర అంటున్న అధికారులు

ఆందోళనలకు సిద్ధమవుతున్న అన్నదాతలు



ఉమ్మడి నల్గొండ జిల్లాలో

17 క్వింటాళ్ల స్వాధీనం

123 కేసులు నమోదు

# గుప్పుమంటున్న గంజాయ్

నల్గొండ బ్యూరో, ప్రభాతవార్త :

ఉమ్మడి నల్గొండ జిల్లాలో గంజాయి గుప్పుమంటోంది. రోజు రోజుకూ గంజాయి కేసులు పెరుగుతున్నాయియి. కిలోల కొద్ది గంజాయి పట్టుబడుతోంది. ఇప్పటి వరకు పోలీసుల దాడుల్లో 17 క్వింటాళ్ల గంజాయి దొరికింది. దీంతో మిషన్ పరివర్తన్ ద్వారా అధికారులు కౌన్సిలింగ్ ఇస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో గుప్పుమంటున్న గంజాయి ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా గంజాయి గుప్పుమంటోంది. పోలీసు, ఎక్సైజ్ శాఖలు ప్రత్యేక ఆపరేషన్లు

2లో..

# పత్తి రైతు పరేషాన్

**(మొదటి పేజీ తరువాయి..)**

రైతులను పరేషాన్‌లోకి నెట్టి వేసింది. గిట్టుబాటు ధర కాదు కదా కనీసం మద్దతు ధర కూడా దక్కే పరిస్థితి కనిపించడం లేదు. సీసీఐ 8 నుంచి 12 శాతం తేమను పరిగణలోకి తీసుకొని కొనుగోలు చేయాలని నిర్ణయించింది. వాతావరణ పరిస్థితుల కారణంగా 8 నుండి 25 శాతం వరకు తేమ నమోదు అవుతుంది. కొన్ని సందర్భాల్లో పత్తిలో తేమ 15 నుంచి 18 శాతం నమోదు అవుతుంది. తేమ శాతాన్ని సాకుగా తీసుకొని వ్యాపారులు తక్కువ ధరకు పత్తిని రైతుల నుండి కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులు ఆందోళనకు దిగుతున్నారు. 2024-25 సంవత్సరంలో పత్తి ఎమ్మెస్పీ క్వింటాల్కు రూ. 7521 కేంద్రం ప్రకటించింది. 8 నుండి 12 మధ్య తేమను పరిగణలోకి తీసుకొని కొత్త పత్తిని కొనుగోలు చేయాలని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) నిర్ణయించింది. ఈ క్రమంలో వ్యాపారులు తేమ ఎంత తక్కువగ ఉంటే ధరలు కోత విధించి రైతులను నష్టపరుస్తున్నారు. దీంతో రైతులు ఆందోళన బాట పడుతున్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. కానీ తేమ శాతం రైతులను కోలుకోలేని దెబ్బతీసింది. మద్దతు ధర అమలు కాకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. తేమ శాతము ఎంత తక్కువగా ఉంటే అంత ఎక్కువ ధరకు వ్యాపారులు కొనుగోలు చేస్తారు. ప్రస్తుతం మాత్రం రైతులు 8 నుంచి 12 శాతం తేమ ఉన్న పత్తిని మాత్రమే కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తున్నారు. అంతకంటే ఎక్కువ తేమశాతం ఉంటే ఒక్కో శాతానికి కిలో ధర చొప్పున కోత విధిస్తున్నారు. తేమ శాతము 18 నుండి 25 శాతం వరకు నమోదు అవుతుండడంతో పత్తి క్వింటాల్కు రూ. 5,500 నుండి రూ. 6,300 వరకు ధర పలుకుతుంది. కేంద్ర ప్రభుత్వము నిర్ణయించిన మద్దతు ధర అమలు జరకపోవడంతో తేమ శాతం కారణంగా రైతులు పెద్ద మొత్తంలో నష్టపోతున్నారు. తేమ శాతం 15 నుండి 18 శాతంగా సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మేరకు తెలంగాణ కాటన్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు కేంద్ర ప్రభుత్వానికి వినతి పత్రాలు పంపారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల కోసం అధికారులు ఎదురుచూస్తున్నారు. ఇలా ఉండగా ఈ సంవత్సరం కూలీల రేట్లుకూడా పెరిగాయి. కూలీలు అందుబాటులో లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రోజుకు 500 రూపాయలు కూలి ఇస్తామన్నప్పటికి కూలీలు దొరకని పరిస్థితి ఏర్పడింది. పరి చోట్ల పత్తి కొనుగోలు కేంద్రాలు కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో రైతులు ప్రైవేటు వ్యాపారస్తులను, మధ్య దళారీలను ఆశ్రయించక తప్పడం లేదు. ఈ క్రమంలో రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారు. ఈ ఏడాది సూర్యాపేట జిల్లాలో 78,094 ఎకరాల్లో పత్తిపంట సాగు చేశారు. నల్గొండ జిల్లాలో 5,40,022 ఎకరాల్లో పత్తి సాగు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,00,649 ఎకరాల్లో పత్తి సాగు చేశారు. ఎకరానికి 30 నుండి 35 వేల రూపాయలు రైతులు పెట్టుబడి పెట్టి పత్తి సాగు చేశారు. వాతావరణ పరిస్థితుల కారణంగా ఎకరానికి పత్తి దిగుబడి అయిదు నుంచి ఆరు క్వింటాళ్లు వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దిగుబడి తగ్గడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని వాపోతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ తేమ శాతం కారణంగా రైతులు కేంద్రాలను ఉపయోగించుకునే పరిస్థితి కనిపించడం లేదు. ఈ క్రమంలో మధ్య దళారీలను ఆశ్రయించడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తేమ పేరిట అన్నదాతలు అవస్థల పాలు చేస్తున్నారు. తేమ నిబంధన పత్తి రైతులకు శాపంగా తయారైంది. ఈ వానాకాలంలో ఇప్పటికి వర్షాలు కురుస్తుండడంతో తేమశాతం ఎక్కువగా ఉంది. వర్షాలు రైతులను తీవ్రంగా నష్టపరిచాయి. గతంలో 16శాతం వరకు తేమ ఉన్నప్పటికి పత్తిని కొనుగోలు చేశారు. వర్షాలకు తడిసిన పత్తిని రైతులు ఎప్పటికప్పుడు ఆరబెడుతున్నారు. అయినప్పటికి గమనిస్తున్న వ్యాపారస్తులు, మధ్య దళారీలు అధిక తేమశాతం సాకుగా తీసుకొని రైతులను నట్టేట ముంచుతున్నారు. యంత్రాలతో పత్తిని పరిశీలిస్తున్నారు. తేమ శాతం అధికంగా ఉండడంతో వెయ్యి రూపాయల వరకు మద్దతు ధర తగ్గిస్తున్నారు. దీంతో పత్తి రైతులు నిరాశకు గురవుతున్నారు. పత్తిలో తేమ 8 నుంచి 12 శాతం మధ్య ఉంటేనే మద్దతు ధర లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అలా ఉన్నప్పుడే పత్తిని కేంద్రాలకు కొనుగోలు నిమిత్తం తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ క్రమంలో తేమ శాతము అధికంగా ఉండడంతో రైతులు వ్యాపారస్తులను మధ్య దళారీలను ఆశ్రయించక తప్పడం లేదు. అధిక వర్షపాతం పత్తి రైతులను అగాధంలోకి నెట్టి వేసింది. దీంతో పత్తి రైతులు ఆందోళనలకు దిగుతున్నారు. రాష్ట్రంలోని పలుచోట్ల ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం తేమ శాతాన్ని పెంచి పత్తి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

# ప్రజా మద్దతుకు పడుతున్న అడుగులు

**(మొదటి పేజీ తరువాయి..)**

మద్దతు లభిస్తుంది. కాలుష్య కాసారంగా మారిన మూసీ నది శుద్ధి చేయాల్సిందేనంటూ మూసీ పరివాహక గ్రామాల ప్రజలు గత కొన్నేండ్లుగా స్థానిక ప్రజాప్రతినిధులకు విన్నపాలు చేసుకుంటూనే వస్తున్నారు. ఇదిలా ఉండగా .. వికారాబాద్, అనంతగిరి కొండల్లో పుట్టి వాడపల్లి వద్ద మూసీ నది కృష్ణానదిలో కలుస్తుంది. వాస్తవంగా సుమారుగా 270 కిలోమీటర్ల మేర ఈ మూసీ నది ప్రవహిస్తుంది. ఫార్మా కంపెనీల నుంచి ప్రాణాంతకరమైన రసాయన వ్యర్ధ పదార్థాలను మూసీలో కలవడంతో పాటు రాజధానికి సంబంధించి వ్యర్ధ జలాలు మూసీ నదిలో కలుస్తుండడంతో కాలుష్య కారంగా మారింది. ఈ మూసీ నది నుంచే బీ.బీ.నగర్, పోచంపల్లి, వలిగొండ, చౌటుప్పల్, మోత్కూరు, అడ్డగూడూరు, నకిరేకల్, శాలిగౌరారం మండలాల పరిధిలోని వ్యవసాయ రైతాంగం మూసీ నది సాగునీటిపై ఆధారపడి వ్యవసాయాన్ని సేద్యం చేస్తున్నారు. పండించే పంటలు సైతం కాటేస్తున్న కాలుష్యం కోరలతో పంటల దిగుబడి పూర్తిగా తగ్గిపోతుండడంతో స్థానిక వ్యవసాయ రైతు కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇందుకు మూసీ నది శుద్ధికరణ, సుందరీకరణకు జరుగుతున్న ప్రయత్నాలను అడ్డుకోవడానికి అటు విపక్షాలు ఒకవైపు ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తుండడంతో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపుమేరకు ప్రజా మద్దతు కూడగట్టేందుకు శనివారం పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామం నుంచి ప్రజాచైతన్య యాత్రను మూసీ ప్రక్షాళన పేరిట శ్రీకారం చుట్టారు. తొలి రోజే భువనగిరి అసెంబ్లీ పరిధిలోని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సారథ్యంలో భారీ సంఖ్యలో జన సమీకరణ చేపట్టి మూసీ నదిలో కలుస్తున్న కాలుష్య వ్యర్థ పదార్థాలతో ఎదురు అవుతున్న నష్టాలను ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు. దశాబ్దాల తరబడి మూసీ కాలుష్యం కోరల్లో చిక్కి విలవిలలాడుతున్న మూసీ నదికి సమీపంలో గల గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా మూసీ ప్రక్షాళన ప్రజామద్దతు కూడగట్టే చైతన్యయాత్రకు భారీ ఎత్తున ప్రజలు తరలి వస్తున్నారు. ఆదివారం అడ్డగూడూరు మండలంలోని మానాయికుంట గ్రామానికి సమీపంలో ప్రవహిస్తున్న మూసీ నదికి సమీపంలో నిర్వహించిన ప్రజాచైతన్యయాత్రకు తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలో నుంచి మూసీ నదితో నష్టపోతున్న గ్రామాల రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్థానిక ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి, నకిరేకల్ ఎమ్మెల్యేలు మందుల సామ్యేలు, వేముల వీరేశంలకు సంఘీభావం తెలిపారు. ఈ ప్రాంతంలో సాగునీరు లేక ఎడారిగా మారిన బీడు భూములకు మూసీ నది సాగునీళ్ళే పెద్ద దిక్కు. ఈ నీటితోనే యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని సుమారుగా 8 మండలాల వ్యవసాయ రైతాంగం పంటను సేద్యం చేస్తున్నారు. ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని మూసీ నది నీరుతో పంటలు పండించారని ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి వ్యాపారస్తులు సైతం మొగ్గు చూపడం లేదు. ఇటువంటి కాలుష్య కోరల్లో చిక్కిన వ్యవసాయ రైతాంగానికి బాసటగా నిలవాలనే లక్ష్యంతో నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం శుద్ధికరణ, సుందరీకరణ కోసం జరుగుతున్న ప్రయత్నాలకు సంఘీభావం తెలపడానికి రైతులు, ప్రజలు ప్రజాచైతన్య యాత్రకు చేతులు కలుపుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మేరకు స్థానిక ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మూసీ నది ప్రవహించే నియోజకవర్గాల పరిధిలోని ఎమ్మెల్యేలను సహకారం తీసుకుంటూ ప్రజాచైతన్య యాత్రను ముందుకు తీసుకుపోవడంతో సఫలీకృతులు అవుతున్నారు. ఈ సందర్భంగా యేండ్ల తరబడి నుంచి మూసీ కోరల్లో చిక్కి విలవిలలాడుతున్న మూసీ పరివాహక గ్రామాల ప్రజలకు ఆపన్నహస్తం అస్తం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుడుతుంటే విపక్షాలు రాజకీయ లబ్ధి కోసం అసత్య ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీకు చెందిన ప్రజాప్రతినిధులు ఆరోపణలను తిప్పి కొడుతున్నారు.

**-అక్కడ పొగడ్తలు .. ఇక్కడ విమర్శలా ..?**

**-ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి**



గంగానదిని ప్రక్షాళన చేస్తే దేశ ప్రధానిని పొగుడుతున్న బీజేపీ నేతలు మూసీ సుందరీ కరణ అడ్డుకోవడం పట్ల విమర్శలు చేయడం సిగ్గుచేటు అని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి మండిపడ్డారు. ప్రజల మద్దతు కూడగట్టి విపక్షాలు చేసే ఆరోపణలను తిప్పికొ ట్టడంతో పాటు దశాబ్దాల తరబడి నుంచి ఈ ప్రాంత ప్రజలను పట్టిపీడిస్తున్న మూసీ కాలు ష్యాన్ని సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో తొలగించి తీరుతామని అన్నారు.

**-మూసీ సుందరీకరణను ప్రభుత్వ లక్ష్యం**

**-తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యేలు**



విషనాగులు వంటి కాలుష్య కోరల భారి నుంచి స్థానిక వ్యవసాయ రైతాంగాన్ని కాపాడుకుంటామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యేలు అన్నారు. దశాబ్ధాల తరబడి నుంచి భువనగిరి, నకిరేకల్, తుంగతుర్తి నియోజకవర్గాల ప్రజలను పట్టిపీడిస్తున్న మూసీ నది కాలుష్యాన్ని శాశ్వతంగా రూపు మాపేందుకు సీఎం రేవంత్‌రెడ్డి చేపట్టిన మూసీ ప్రక్షాళన కార్యక్రమానికి ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తుందని అన్నారు. ప్రజల శ్రేయస్సును అడ్డుకుంటే భవిష్యత్తులో విపక్షాలకు పుట్టగతులు లేకుండా పోతాయని ఆయన హెచ్చరించారు.

# యథేచ్ఛగా ఇసుక రవాణా

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎన్నిసార్లు ఇసుక దందా గురించి అధికారులకు తెలియజేసినా ఫలితం ఉండటంలేదని , అధికారులు తూతూ మంత్రంగా వచ్చి ఇసుక దందా దళారులను మందలించి వెళుతున్నారే తప్ప వారిపై సరైన చర్యలు తీసుకోకపోవడంతో అక్రమార్కులు దందాను జోరుగా కొనసాగిస్తున్నారని ప్రజలు ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు.ఇసుకను అక్రమ రవాణా చేయడమే తప్పనుకుంటే , ఇసుక దొరికే సీజన్ కాబట్టి మేము తచ్చే ఈ ఇసుకను తప్పక కొంటారనే భావనతో అత్యధిక రేట్లకు విక్రయిస్తున్నారు.ఇసుకను ఇలా వాగులోనుండి తోడటంతో భూగర్భ జలాలు అడుగంటిపోతాయని, రానున్న వేసవికాలంలో నీరు అడుగుభాగానికి చేరి పోతుందని , మాకు పంటలు పండించుకోవడానికి కావలసిన నీరు లేకుండ పోయి ఇబ్బందులు ఏర్పడతాయని పాలేరు వారుగ సమీప రైతులు లబోదిబోమంటున్నారు. మండలంలో పాలేరు వాగు ఇసుక దళారులకు నిధిగా మారడంతో రాత్రికి రాత్రి ఇసుకను రవాణా చేస్తూ డబ్బులు దండుగా వెనకేసుకుంటున్నారని, ఇసుక దందా దళారుల జేబులు నింపుకోవడం కోసం వాగు సమీప రైతులందరిపొట్టలు కొడుతున్నారని, పదిమందికోసం వేలమంది కడుపుకొట్టడం సరికాదని,వేలమంది రైతుల ఆర్తనాధాలను పట్టించుకోవాల్సిన అధికారులు పదిమంది దళారుల జేబులు నింపడం కోసం వారు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా జరిగిన విషయం అధికారులుకు తెలిసినప్పుడు తూతూ మంత్రంగా వచ్చి దళారులు ఇచ్చే మామూళ్ల తీసుకొని ఇసుక రవాణా ట్రాక్టర్‌లను, యజమానులను విడిచిపెడుతున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం.దాంతో వారి ఆగడాలు ఆగడంలేదని,రైతులు ఎంత మొత్తుకున్నా పట్టించుకోకుండా ఇసుక దందా కొనసాగిస్తున్నారని ఈ అక్రమ రవాణా ఇలాగే కొనసాగినట్లయితే పాలేరు వాగులో వచ్చే వేసవికాలంలో చుక్క నీరు కూడా ఉండదని,రైతులకు వేసవికాలం పంటలు పండవని,దీంతో రైతులకు తీరని నష్టం కలుగుతుందని ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా సంబందిత అధికారులు, ఉన్నతాధికారులు చొరవ తీసుకొని అక్రమ ఇసుకరవాణాను ఆపనట్లయితే రైతులమంతా రోడ్డునెక్కి అధికారులు దిగి వచ్చేవరకు ధర్నా చేస్తామని హెచ్చరిస్తున్నారు.



**అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్ఐ మహేంద్రనాథ్**

జోరుగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణాపై స్థానిక ఎస్ఐ మహేంద్రనాథ్‌ను వివరణకోరగా ప్రభుత్వం అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని వారన్నారు. ఇసుక కావాల్సినవారు ప్రభుత్వ అనుమతులు తీసుకొని అనుమతుల ప్రకారమే ఇసుక రవాణా చేయాలని , అలా కాకుండా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇసుకను రవాణా చేసినట్లయితే అలాంటివారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు.

# గుప్పుమంటున్న గంజాయి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎన్ని చేపట్టినా జిల్లాకు ఏదో ఒక మార్గాన గంజాయి చేరుతూనే ఉంది. గంజాయి దమ్ముకు అలవాటు పడిన వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వడంపై పోలీసు శాఖ శ్రద్ధ పెడుతోంది. మిషన్ పరివర్తనన ద్వారా ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి.

**ప్రత్యేక కిట్లు :**

గంజాయికి అలవాటు పడి యువత మత్తులో చిత్తు కాకుండా మిషన్ పరివర్తన్ ఉపయోగపడుతోంది. మందుబాబులను డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరకపట్టినట్టే గంజాయి తాగిని వారిని ప్రత్యేకంగా ఎబాన్ డ్రగ్ యూరిన్ టెస్ట్ కిట్స్‌ను ఉపయోగించి దొరకపడుతున్నారు. ఈ కిట్లను వాడి యూరిన్ టెస్ట్ చేయడం ద్వారా గంజాయికి బానిసలుగా మారిన వారిని గుర్తించి తొలి దశలో కౌన్సిలింగ్ ఇస్తున్నారు. కౌన్సిలింగ్ పూర్తయిన తర్వాత కూడా మళ్లీ ఎవరన్నా గంజాయి తాగి దొరికితే వారిని డిఅడిక్షన్ సెంటర్లకు పంపించి చికిత్స చేయిస్తున్నారు. హైదరాబాద్ విజయవాడలను కలుపుతున్న జాతీయ రహదారి ఉమ్మడి జిల్లా పరిధిలో కోదాడ నుంచి చౌటుప్పల్ సరిహద్దుల వరకు ఉంది. దీంతో ఒడిశా, విశాఖపట్నం ఏజెన్సీ నుంచి గంజాయి తేలిగ్గా రవాణ అవుతోంది.

**17 క్వింటాళ్ల గంజాయి స్వాధీనం...**

ఇప్పటిదాకా ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా దాడుల్లో, ఆకస్మిక తనిఖీల్లో 17,126 కేజీల గంజాయి దొరికింది. దీనికి సంబంధించి మొత్తం 123 కేసులు నమోదయ్యాయి. ఉమ్మడి జిల్లా పరిధిలో నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరిజిల్లాలు ఉన్నాయి. ఇందులో నల్గొండలో 805 కేజీల గంజాయి పట్టుబడగా, గంజాయి వ్యాపారాలు, రవాణా దారులపై 30 కేసులు నమోదు అయ్యాయి. సూర్యాపేట జిల్లాలో 657 కేజీల గంజాయి దొరకగా, 50 కేసులు నమోదు అయ్యాయి. యాదాద్రి భువనగిరి 2,506 కేజీల గంజాయి దొరికింది. దీనికి సంబంధించి 43 కేసులు పెట్టారు. యాదాద్రి భువనగిరి జిల్లా సరిహద్దుగా హైదరాబాద్ ఉండడం ఒక కారణంగానే చెబుతున్నారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంనుంచి వరంగల్ జిల్లాల మీదుగా హైదరాబాద్‌కు గంజాయి రవాణా అవుతున్నట్టు గుర్తించారు. ఇక ఉమ్మడి జిల్లాలో గంజాయికి అలవాటు పడినవారు 327 మంది పోలలీసులకు చిక్కారు. వీరికి మిషన్ పరివర్తన్ ద్వారా అందరికి కౌన్సిలింగ్ ఇచ్చారు. కౌల్సింగ్ తీసుకున్న తర్వాత కూడా వీరిలో కొందరు మళ్లీ గంజాయి తాగుతున్నట్లు చెబుతున్నారు. ఇలా రెండోసారి పట్టుబడిన వారిలో ఆరుగురిని డి అడిక్షన్ సెంటర్‌కు పంపిచారు. జిల్లాలో గంజాయి వినియోగాన్ని అరికట్టేందుకు పోలలీసు శాఖ చేపడుతున్న మిషన్ పరివర్తన్ కార్యక్రమాలు కొంత ఫలితాన్ని ఇస్తున్నట్లు కనిపిస్తున్నా. గంజాయి సరఫరా మాత్రం నిలిచిపోక పోవడం గమనార్హం.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

: చింతల దామోదర్‌రెడ్డి

**చౌటుప్పల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన ్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకురి మద్దతు ధర పొందాలని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మసీదుగూడెం, పెద్దకొండూరు, నక్కలగూడెం తదితర గ్రామాల్లో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్‌తో కలిసి ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్నరకం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వలిగొండ క్రాస్ రోడ్డులో చౌటుప్పల్‌లో ఏర్పాటు చేశామన్నారు. రైతులు పండించిన సన్న, దొడ్డు రకం వడ్లను దళారులకు విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకుని మద్దతు ధర పొందాలన్నారు. రైతులు పండించిన ప్రతి వరి గింజను సైతం ప్రభుత్వం కొనుగోలు చేయనుందని, ఎలాంటి అపోహలకు పోవద్దన్నారు. ఈ కార్యక్రమాల్లో సిఇఓ రమేష్, డైరెక్టర్లు గుండెబోయిన రూపమ్మ మల్లయ్య, కీష్ణ, మాజీ సర్పంచులు వాకిటి భూలక్ష్మీ భూపాల్‌రెడ్డి, కాయితి రమేష్‌గౌడ్, బద్దం పాండురెడ్డి, మాజీ డైరెక్టర్లు కాయితి యాదయ్య, గూడూరు కళమ్మ బాల్‌రెడ్డి, రైతులు ముప్పిడి శ్రీనివాస్‌గౌడ్, శేఖర్, సత్తిరెడ్డి, ధర ్మన్‌రెడ్డి, శివారెడ్డి, అంజయ్య, భూపాల్‌రెడ్డి, జంగారెడ్డి, సత్తిరెడ్డి, మహిళా సంఘాల ప్రతినిధులు, రైతులు తదితరులున్నారు.



# నానీ కిరణాలు ఆవిష్కరణ

*సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త*



నానీ కిరణాలు కవితా సంపుటిలో ఎంతో వస్తు వైవిధ్యం ఉందని, సమకాలీన విషయాలతో పాటుగా వ్యంగ్య ప్రధానంగా కవి చురకలు వేయడంతో పాటు వర్తమాన కవులు నానీల రచనల ద్వారా వచన కవితా రంగంలోకి అడుగుపెట్టడం అనందాన్ని కలిగిస్తుందని మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సులర్ ఆచార ్య సూర్యదనంజయ్, డా॥ఎన్.గోపిలు అన్నారు. నారాయణపురం మండలం మహ్మదాబాద్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కంచనపల్లి రవికాంత్ రచించిన నానీ కిరాణాల గ్రందాన్ని ఆదివారం ఆవిస్కరించి వారు ప్రసంగించారు. రవికాంత్ కవిత్వంలో మహిళల పట్ల సానుభూతితో కూడిన మహిళా సాధికారికత, స్పృహ కలిపిస్తుందన్నారు. వర్తమానంలో సెల్‌ఫోన్‌ల వల్ల కలిగే అనర్థాలను కచ్చగా వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బి.శ్యామ్ ప్రసాద్ లాల్, తండ హరీష్‌గౌడ్, తగ్గుళ్ల గోపాల్, ప్రముఖ కవి కోట్ల వెంకటేశ్వర్‌రెడ్డి, రఘువీర్ ప్రతాప్, దాసోజు లలిత, పనసకర్ల ప్రకాష్, కూరేళ్ల శ్రీనివాస్, కార్టునిస్టు శంకర్, బంగారు బ్రహ్మం, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ వాసి బడుగు శ్రీరాములుకు ఏపీజె అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ పురస్కారంను

*చౌటుప్పల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌కు చెందిన ప్రముఖ విద్యావేత్త బడుగు శ్రీరాములు సామాజిక, సాంస్కృతిక, సాహిత్య, ఆద్యాత్మిక ధార్మిక కళా రంగాల్లో చేసిన విశేష కృషిని గుర్తించి ఏపీజె అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ పురస్కారంకు ఎంపికయ్యాడు. ఈ మేరకు ఆదివారం మెగా సిటీ నవ కళావేధికలో జరిగిన అవార్డు ప్రధానోత్సవంలో మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలచారి, దైవాజ్ఞశర్మ, అధ్యక్షులు అంకెనపల్లి మల్లికార్జునరావు, కార్యనిరా ్వహణ కార్యదర్శి రాఘవ, ప్రముఖ వైద్యులు డా॥టి.ఆనందమూర్తి గార్ల చేతుల మీదుగా అవార్డును బడుగు శ్రీరాములు స్వీకరించారు. కాగా బడుగు శ్రీరాములు ఏపీజె అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డును అందుకోవడం పట్ల శ్రీ భావనారుషి కళానికేతన్ గౌరవ అధ్యక్షులు గోశిక భిక్షపతి, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజుచారి, పాలకూర్ల శివయ్యగౌడ్ స్మరక ఫౌండేషన్ చైర్మన్ పాలకుర్ల మురలి, బొంగు జంగయ్యగౌడ్, డా॥వేముల నర్సింహా, అక్షఱ కళాభారతి సాంస్కృతిక కార్యదర్శి గట్టు రవిలు అభినందించారు.



# తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

*చౌటుప్పల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త*



కెతెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమాలను నిర్వహించిన ఉద్యమ కారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం మండల అధ్యక్షులు గట్టు సుధాకర్ కోరారు. ఆదివారం తెలంగాణ ఉద్యమ కారులతో కలిసి విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమాల్లో క్రియాశీలకంగా పనిచేసిన వందలాది మంది ఉద్యమ కారులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వారిని అన్ని రకాలుగా ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమ కారులు ఎండి.ఖలీల్, బీమగోని మల్లేశం, మల్లేబోయిన లక్ష్మయ్య, ఈపూరి శేఖర్, శ్రీనివాస్, చిలువేరు శ్రీశైలం, చిలువేరు కృష్ణ, చికూరి వెంకటేశం, కొయిరబాబు దితరులున్నారు.

# వృద్ధాప్యంలో తల్లిదండ్రులను పోషించాల్సిన బాధ్యత వారసులదే

*చౌటుప్పల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త*



వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను ప్రోత్సహించాల్సిన బాధ్యత వారి సంతాపంపై ఉంటుందని చౌటుప్పల్ తహశీల్దార్ హరిక్రిష్ణ, పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్‌లు అన్నారు. పెద్దకొండూరులోని సాయి యాదాద్రి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు మధర్ థెరిస్సా సొసైటీ రూ.3 లక్షలతో సమకూర్చిన నిత్యవసర సరుకులను వారు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులను పోషించాల్సిన బాధ్యత వారి పిల్లలపై ఉందన్నారు. తల్లిదండ్రుల ఆస్తులను తీసుకుని వారిని పోషించకుండా ఇబ్బందులకు గురి చేస్తే ఆర్డిఓకు ఫిర్యాదు చేయాలన్నారు. సంతానంపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అశోక్‌కుమార్, ఐసిడిఎస్ ప్రాజెక్టు అదనపు సిడిపిఓ సమీరా బేగం, సూపర్‌వైజర్ సువర్ణ, సామాజిక కార్యకర్తలు పర్నె శివారెడ్డి, సుక్క సుదర్శన్ తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

# ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య

*నిడమనూరు, అక్టోబరు 27, ప్రభాతవార్త:*



ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిడమనూరు మండలం వడ్డెరగూడెం గ్రామంలో అదివారం చోటు చేసుకుంది. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామానికి చెందిన గోగుల వెంకన్న రెండో కూతురు హేమాక్షి (19)ని నిడమనూరు మండలం వడ్డెరగూడెం గ్రామానికి చెందిన తన మేనల్లుడు (అక్క కొడుకు) మహేష్‌తో 2024 ఏప్రిల్ నెలలో వివాహం చేశారు. అప్పటి నుంచి భార్యాభర్తలు మంచిగానే కాపురం చేసుకున్నారు. గత రెండు నెలల కిందట కుటుంబ కలహాల వల్ల గోగుల వెంకన్న పెద్ద కూతురు శృతి తన ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందింది. ఈ నెల 26న ఉదయం 10 గంటల సమయంలో హేమాక్షి భర్త మహేష్, అత్త లక్ష్మమ్మ, మరిది శేఖర్‌లు త్రిపురారం మండలం అన్నారం క్యాంపు గ్రామంలో బంధువుల ఇంటి వద్ద పంచాయతీ ఉంటే వెళ్లారు. ఇంటి వద్ద హేమాక్షి ఒక్కతే ఉన్నది. వారు తిరిగి మధ్యాహ్నం రెండున్నర గంటలకు ఇంటికి వచ్చి చూడగా ఇంటి గేటు వేసి ఉన్నది. ఎంత పిలిచినా హేమాక్షి పలకకపోవడంతో మహేష్ గోడ దూకి ఇంట్లోకి వచ్చి కిటికిలో నుంచి చూడగా బెడ్‌రూమ్‌లో హేమాక్షి చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందింది. ఇట్టి విషయాన్ని హేమాక్షి తండ్రి వెంకన్నకి ఫోన్ ద్వారా తెలిపి ఫ్యాన్‌కు వేలాడుతున్న హేమాక్షిని కిందికి దింపారు. వడ్డెరగూడెం వచ్చి తన కూతురు మరణంపై అనుమానం ఉందని గోగుల వెంకన్న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వీధి వ్యాపారులపై దూసుకెళ్లిన బొలేరో వాహనం

– పలువురికి గాయాలు





**నేరేడుచర్ల అక్టోబర్ 27 ప్రభాతవార్త** నేరేడుచర్ల ప్రధాన కూడలిలో ఆదివారం రాత్రి బోలేరో వాహనం హల్‌చల్ చేసింది. మిర్యాలగూడ నుంచి పొనుగోడు వెళుతున్న బొలేరో వాహనం ఒక్కసారిగా ద్విచక్ర వాహనాలపైకి దూసుకెళ్లి పక్కనే ఉన్న వీధి వ్యాపారులను ఢీ కొట్టింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బొలేరో వాహనం నడుపుతున్న డ్రైవర్ ఒక్కసారిగా రెండు ద్విచక్ర వాహనాలను ఢీ కొట్టడంతో బొలేరో వాహనం అదుపు తప్పి వీధి వ్యాపారులపైకి దూసుకెళ్లింది. పండ్ల వ్యాపారులపైకి దూసుకు వెళ్లడంతో పలువురికి గాయాలు కాగా పండ్ల బుట్టలు చిందరవందరగా పడ్డాయి. రెండు ద్విచక్ర వాహనాలు దెబ్బతిన్నాయి. ఒక వాహనం పూరి ్తగా బొలేరో కిందకు పోయి ఇరుక్కుపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. లేదంటే పక్కనే ఉన ్న ఇడ్లీ బండ్ల వ్యాపారులు మీదకు కూడా వాహనం దూసుకు వెళ్లేది. ప్రమాదం జరగ్గానే స్థానికులు 108కి సమాచారం అందించారు. క్షతగాత్రులను 108లో మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. నేరేడుచర్లకు చెందిన ముత్యాలు వెంకటాచారి (55), నేరేడుచర్లకు చెందిన ఎన్‌ఎస్పీ రిటైర్ ్డ ఉద్యోగి మల్లయ ్య (75), నేరేడుచర్లకు చెందిన హసనాబాద్ మల్లికార్జున్‌చారి (26), హుజూర్‌నగర్ మండలం వేపలసింగారంకు చెందిన భార్యభర్తలు హుస్సేన్ (40), సబియా (34), మిర్యాలగూడ శాంతినగర్‌కు చెందిన బాణావత్ కోమిటి (30)లకు తీవ్ర గాయాలు కాగావీరిని మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. రమణ అనే యువకుడు ద్విచక్ర వాహనం పూర్ ్తగా ధ్వంసం కాగా స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. రమణపోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ రవీందర్‌తోపాటు పోలీసులంతా హుజూర్‌నగర్ మహా రుద్రాభిషేకానికి బందోబస్తుకు వెళ్లారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ కానిస్టేబుళ్లను నేరేడుచర్లకు పంపించారు.

# మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి



**కోదాడ ప్రభాతవార్త:**
మాదిగలకు ఇచ్చిన మాట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని ఎంఎస్పి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో జరిగిన సదస్సులో పాల్గొని వారు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి కమిటీ పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేస్తున్న విధానాన్ని నిరసిస్తూ ఉమ్మడి జిల్లా కేంద్రంలో జరుగు మాదిగల ధర్మయుద్ధ ఉమ్మడి నల్లగొండ జిల్లా సదస్సు జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి మాదిగలతో తియ్యగా మాట్లాడి, మాదిగల పట్ల ఎంతో ప్రేమ ఉన్నట్లు నటిస్తూ, మాదిగలకు ద్రోహం చేస్తున్నాడని అన్నారు. మాదిగలకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కొవటానికి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే మాదిగల ధర్మ యుద్ధం సదస్సును మాదిగ, మాదిగ ఉప, ఉద్యోగులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొజ్జ సైదులు, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్, కొత్తపల్లి అంజయ్య, సిద్దెల శ్రీను, ఏపూరి సత్యరాజు, బొడ్డు కుటుంబరావు, పాతకోట్ల నాగరాజు, కుక్కల కృష్ణ, ములుగూరి రాజు, ఒగ్గు ఏసోబు, పిడమర్తి చిన్న వెంకట్రావు, గుడిపాటి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



**కోదాడ ప్రభాతవార్త:**
విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు లామ్ దేవరాజ్‌లు అన్నారు. ఆదివారం స్థానిక సీసీ రెడ్డి పాఠశాలలో కోదాడ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ అండర్ 14, అండర్ 17 బాల, బాలికల సెలక్షన్స్ కు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉద్యోగాల్లో క్రీడా కోటాలో అవకాశాలు పొందవచ్చు అన్నారు. నవంబర్‌లో రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు ఇక్కడ ఎంపికైన విద్యార్థులు ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలవాలన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 104 మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనగా 56 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్.జ్యోతి, ఆజాం బాబా, వినయ్ భాస్కర్, గోపికృష్ణ, డివిజి కళ్యాణ్, అర్జున్, కుమార్, విజయ్, ప్రభాస్, సాయి, వేణు, చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన

**నడిగూడెం,అక్టోబర్27,ప్రభాతవార్త ::**
మండలంలోని సిరిపురం గ్రామంలో ఆదివారం సైబర్ నేరాలు డ్రగ్స్, డీజే నిర్మూలనపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఎస్సై అజయ్‌కుమార్ మాట్లాడుతూ .. గ్రామాల్లో డీజేలను అనవసరంగా ఉపయోగించవద్దని, నిర్మూలనకు యువత సహకరించాలని అన్నారు. గంజాయి, డ్రగ్స్, గుట్కా అమ్మకాలను నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎవరైనా డ్రగ్స్ అమ్ముతున్నట్లు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. సైబర్ మోసగాళ్ళతో జాగ్రత్తలు వహించాలన్నారు. బ్యాంకు ఖాతాలు, ఏటీఎం కార్డుల వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలియజేయవద్దని అన్నారు. సైబర్ మోసాలపై 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. రహదారుల నియజ



నిబంధనలు తెలుసుకుని ప్రయాణించాలని, అతివేగం పనికిరాదని అన్నారు. యువత చెడు వ్యసనాల భారిన పడవద్దని అన్నారు. యువత లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొక్క లక్ష్మీవీణభిక్షపతి, స్థానిక నాయకులు వెంపటి రామారావు, కాసాని వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలు

-ఎస్సై ప్రవీణ్ కుమార్



**మునగాల ప్రభాతవార్త:** ఆటో డ్రైవర్లు ఆటోలతో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామ శివారులో జాతీయ రహదారిపై పరిమితికి మించి జనాలని ఎక్కించుకొని వస్తున్న ఆటోలను ఆపి చలానాలను విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు అత్యాశకు పోయి పత్తికూల్లకు వెళ్లే వారిని ఒక్కొక్క ఆటోలో పరిమితికి మించి సుమారు 20 మందిని ఎక్కిస్తున్నారని, ఏదైనా అనుకోకుండా ప్రమాదం జరిగితే ప్రాణ నష్టం తీవ్రస్థాయిలో ఉంటుందని, దీన్ని గమనించి కూలీలు కూడా ఆటోలో పరిమితికి మించి ఎక్కువ వద్దని కోరారు. అనంతరం 13 ఆటోలకు ఫైన్‌లు రాసి మారో మారు జనాలను పరిమితికి మించి ఎక్కిస్తే ఆటోలు సీజ్ చేస్తానని ఆటో డ్రైవర్లకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**నడిగూడెం,అక్టోబర్27,ప్రభాతవార్త ::**



లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్న దాసరి నాగార్జున ఇటీవల కాలంలో మృతిచెందడంతో మృతుడి కుటుంబానికి యూనియన్ నాయకులు ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడి తల్లి అలివేలుకు రూ.24వేలు అందజేశారు. మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నాగార్జున చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు షరీఫ్, జానిమియా, నాగేశ్వరరావు, గౌస్, సైదులు, సమద్, సతీష్, సుభాని, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

కోదాడ వార్త



## ఘనంగా శ్రీ నాంచారమ్మ, పోతురాజు విగ్రహాల ప్రతిష్ట



**మునగాల ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఏకలవ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ నాంచారమ్మ, పోతురాజు విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా శ్రీ నాంచారమ్మ పోతురాజు విగ్రహా లకు గ్రామంలో ఊరేగించడం, జలాభిషేకం చేయడం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మేడ్చల్ డీసీపీ నంద్యాల కోటిరెడ్డి, కవిత దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి బంధుదవుల రాకతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ ప్రతిష్ట కార్యక్రమంలో ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సుమారు 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య సంఘం అధ్యక్షులు కుంభం బిక్షం, ప్రధాన కార్యదర్శి వీరకరణ, కమిటీ సభ్యులు కుంభం గోవిందు, కుంభం వెంకన్న, నల్గొండ సాలయ్య, నల్లగొండ నాగమణి, నల్లగొండ పిచ్చమ్మ, గ్రామపెద్దలు, రాజకీయాలు పార్టీల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రైతు భరోసా అమలు చేయాలి

**నడిగూడెం,అక్టోబర్27,ప్రభాతవార్త ::**
రైతు భరోసా పథకంలో భాగంగా రైతుల ఖాతాల్లో వెంటనే పైకాన్ని జమ చేయాలని మండల సీపీయం కార్యదర్శి బెల్లకొండ సత్యనారాయణ కోరారు. వానాకాలం రైతు భరోసా అమలులో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. రూ.15వేలు రైతు భరోసా కింద అందజేస్తామని ప్రభుత్వం మొండిచెయ్యి చూపిందని అన్నారు. హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు ఇస్తామని నేటికి ప్రక్రియ ప్రారంభించలేదని అన్నారు. రుణమాఫీ కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని అన్నారు. ప్రభుత్వం ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతుందని అన్నారు. ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**పరకాల,ప్రభాతవార్త:**
పరకాల పట్టణానికి చెందిన ఓ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు దాసరి రమేష్ కూతురు వివాహం ఆదివారం పట్టణంలోని లలిత కన్వెన్షన్‌లో జరిగింది. ఈ వివాహానికి హాజరయిన పరకాల మాజీ శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, మాదారం పీఏసీఎస్ చైర్మన్ నల్లెల లింగమూర్తి, బీఆర్ఎస్ పట్టణ అద్యక్షురాలు గంట కళావతి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే



చింతపల్లి,27అక్టోబర్,ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని వనస్థలిపురం ప్రసిద్ధ హాస్పిటల్‌వారి సారధ్యంలో మెగా హెల్త్ క్యాంపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆదివారం ముఖ్య అతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరై ప్రారంభించారు.తొలుత హాస్పిటల్ యాజమాన్యం వారికి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని వివిద గ్రామాల ప్రజలు వృధ్ధులు , వికలాంగులు ఈ ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అదేవిదంగా దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఈ మెగా క్యాంపు కార్యక్రమాన్ని నిర్వహించాలని హాస్పిటల్ యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మాజి ఎంపిపి భవాని పవన్‌కుమార్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం ,మాజి జెడ్పీటిసి హరి నాయక్, పిఏసిఎస్ ఛైర్మన్ వెంకటయ్య, మాజి సర్పంచ్ గిరి,గోవింద్ రవి, సదానందం, సలీం పాషా, రియాజ్,దాసరి శ్రీనివాస్‌యాదవ్, జాంగీర్,చాట్ల కిషన్, ప్రశాంత్,హాస్పిటల్ ఛైర్మన్ చైతన్యరాజు, ప్రదీప్, హాస్పిటల్ సిబ్బంది,ప్రజా ప్రతి నిధులు, వివిద అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన రాజకీయాలకు దిక్సూచి కామ్రేడ్ ఓంకార్

**-ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**

**-అమరజీవి మద్దికాయల ఓంకార్ చిత్రపటాలతో పట్టణంలో భారీ ర్యాలీ**



నర్సంపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త
నీతి నిజాయితీ విలువలతో కూడిన రాజకీయాలకు నిలువుటద్దం కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ అని ఆయన ఆచరణ నేటి తరానికి ఎంతో అనుసరణీయం ఆదర్శం అని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు.ఆదివారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట మోధుడు, భారత మార్క్సిస్టుల కమ్యూనిస్టు పార్టీ(ఐక్య) వ్యవస్థాపకులు మాజీ ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతి పక్షోత్సవాల సందర్భంగా నర్సంపేట పట్టణంలో ఆయన ఆశయాలను సాధిస్తాం అని ఓంకార్ చిత్రపటాలతో భారీ ప్రదర్శన నిర్వహించారు.అంగడీ సెంటర్‌లోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వర్తమాన రాజకీయాలు మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానం మన కర్తవ్యం అనే అంశంపై నర్సంపేటలోని ఓంకార్ భవన్ ఆవరణలో పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన సెమినార్ జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాదగోని రవి మాట్లాడుతూ ప్రజా సంక్షేమ ముసుగులో సంపదను కార్పోరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు అప్పనంగా కట్టబెట్టి తమ స్వార్థ రాజకీయ అధికారం కోసం ప్రజల జీవితాలను తాకట్టు పెట్టిన బూర్జువా భూస్వామ్య దోపిడి మనువాద పాలకులకు ప్రత్యామ్నాయంగా కమ్యూనిస్టులు సామాజిక శక్తులు ఐక్యంగా బలమైన ప్రజా ఉద్యమాలను నెలకొల్పడమే ఏకైక ప్రత్యామ్నాయమని అందుకు అసెంబ్లీ టైగర్‌గా ప్రజల మన్ననలు పొందిన అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ చూపిన బాటలో ముందుకు సాగాలని వర్గ సామాజిక పోరాటాలను బలోపేతం చేయాలని రాజకీయ విలువలను పెంపొందించాలని అట్టడుగు వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, ఎన్‌రెడ్డి హంసారెడ్డి, మంద రవి, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన చంద్రయ్య, కుసుంబ బాబురావు, వంగల రాగసుధ, నాగెల్లి కొంరయ్య, గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి..

మల్హార్‌రావు, అక్టోబర్ 27, ప్రభాతవార్త
తెలంగాణ ఉద్యమ కారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేసి ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. టియూఎఫ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం మండల కేంద్రమైన తాడిచర్లలో ఫోరం మండల అధ్యక్షులు బూడిద సతీష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చి ఉద్యమకారులకు బంధువుగా మారాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు పెన్షన్లు సంక్షేమ పథకాల్లో వాటాను అందజేయాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లలో ఉద్యమ కారులకు 10 శాతం వాటా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమ కారులను రాష్ట్ర సాదకులుగా గుర్తించి గౌరవించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమ అమరవీరులను, ఉద్యమ కారులకు పెన్షన్లు, బస్, ట్రైన్ పాసులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య, జిల్లా అధికార ప్రతినిధి బోయిని రాజయ్య యాదవ్, రాష్ట్ర కో కన్వీనర్ దుబాసి పార్వతక్క, మహిళా మండల అధ్యక్షురాలు బండారి యశోద, రాష్ట్ర నాయకురాలు గడ్డం సమ్మక్క, ఉద్యమ కారులు షేక్ చాంద్ పాషా, మీనుగు నాగయ్య తోకల గట్టయ్య, ఆవిర్నేని పురుషోత్తం రావు, రౌతు భీమయ్య, ఇండ్ల శివ సారయ్య, తదితరులు పాల్గొన్నారు.



# బుద్ధ వంశ గ్రంధాన్ని ఆవిష్కరించిన పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు

బుద్ధవనం కన్సల్టెంట్ ఈమని శివనాగిరెడ్డి

**నాగార్జునసాగర్ 27 ప్రభాతవార్త** సికింద్రాబాద్ మహేంద్ర హిల్స్‌లోని మహా బుద్ధి విహార నిర్వహించిన కఠిన చీవర దాన వేడుకలలో భాగంగా బుద్ధవనం కన్సల్టెంట్, ప్లీచ్ ఇండియా, సిఈఓ ఈమని శివనాగిరెడ్డి పాలీ భాష నుంచి తెలుగులోకి అనువదించిన బుద్ధవంశం గ్రంధాన్ని తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారని శివనాగిరెడ్డి చెప్పారు. మహాబోధి బుద్ధ విహార ప్రధాన పోషకుడు, బుద్ధవనం ప్రాజెక్టు మెంటర్, చెన్నూరు ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నాడు జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సమాజ రుగ్మతలకు బుద్ధుని బోధనలే శరణ్యమని తద్వారా కలిగే మనోవికాసం వల్ల శాంతియుత శుభప్రద జీవితాన్ని గడపొచ్చని అన్నారు. మహా బోధి బుద్ధ విహార, బుద్ధవనం ప్రాజెక్టు రూపశిల్పి ఆంజనేయరెడ్డి కృషిని మంత్రి అభినందించారు. ఒకప్పటి బౌద్ధ సంస్కృతి పరిరక్షణలో భాగంగా వర్షా వాసం గడిపిన బౌద్ధ బిక్షువులకు చీవరాలు (దుస్తులు) దానం చేసే వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టమని అన్నారు. తదనంతరం బుద్ధవంశం గ్రంధాన్ని అనువదించిన ఈమని శివ నాగిరెడ్డి అదే గ్రంధానికి వాఖ్యానాన్ని రచించిన తియ్యగూర సీతారామిరెడ్డిని పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ బౌద్ధ భిక్షువులు పూజ్య ఇట్టిక, పూజ్య ఆనంద, పూజ్య సుగతానంద, పూజ్య బుద్ధదత్త, పూజ్య బుద్ధపాల, పూజ్య సంఘపాల, బౌద్ధోపాసకులు సంబటూరి వీరనారాయణరెడ్డి, సుధన్‌రెడ్డి, శ్యామ సుందర్రావు, తెలంగాణ బిఎస్ఐ అధ్యక్షుడు పరంధాములు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేయకలేకనే రాజకీయ కక్షకు పూనుకుంటున్న కాంగ్రెస్

: ఉప్పు క్రిష్ణ

**చౌటుప్పల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త** గత ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో చేతకాకనే బిఆర్ఎస్‌పై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటుందని బిఆర్ఎస్‌వై రాష్ట్ర నాయకులు ఉప్పు క్రిష్ణ ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్ ఇంటి మీద దాడి చేయడం.. ఇంట్లోకి చొరవడటం లాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడటం సరికాదన్నారు. కేసిఆర్‌కు పరిపాలన మీద అనుభవం లేకపోవడంతో పోలీసులతో పాలన సాగిస్తూ అక్రమంగా అరెస్టు చేయడం సరికాదన్నారు.

# నాణ్యతా ప్రమాణాళతో సిసి రోడ్డు పనులు చేపట్టాలి

: మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు



**చౌటుప్పల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త** నాణ్యతతో కూడిన సిసి రోడ్లను వేగవంగా చేపట్టాలని మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్థానిక 16వ వార్డులో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆయన ఆదివారం పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రామాలయం ఛైర్మన్ బొబ్బి ళ్ల మురలి, ఆవుల ఏసు, ఎండి.ఏజాస్, కాలనీ వాసులు శ్రీనివాస్‌రెడ్డి, బాలయ్య తదితరులున్నారు.


# రావిరాలలో నిత్యవసర సరుకుల పంపిణీ

నెల్లికుదురు,అక్టోబర్ 27, ప్రభాతవార్త
ఇటీవల వరద తాకిడికి గురైన మండలంలోని రావిరాల వరుద బాదితులకు అండగా నిలుపడి,వారికి చేయూత అందించడానికి జగతి పౌండేషన్ ఆధ్వర్యంలో కేర్ హస్పిటల్ సహాకారంతో గ్రామంలోని 400మందికి ముఖ్య అతిధిగా విచ్చేసిన స్దానిక తహాశీల్దార్ కోడిచింతల రాజుతో కలిసి నిత్యవస సరుకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పౌండేషన్ వ్యవస్దాపక అద్యక్షురాలు దుర్గా కళ్యాణి మాట్లాడుతూ....జగతి పౌండేషన్ లక్ష్యం అందరికి ఆరోగ్యం,విద్య నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమాల ద్వార వెనుకబడిన వర్గాలకు సాధికారత కల్పించడం అన్నారు.ఈ కార్యక్రమంలో పౌండేషన్ ఉపాధ్యక్షులు అబౌ భేకర్,సంయుక్త కార్యదర్శి రామచంద్ర,ముఖ్య సభ్యుడు రతన్‌రాజ,వాలంటీర్లు కిరణ్ కుమార్, భవాణి,వవన్,నారాయణ కుమార్,మహేష్ పాల్గొన్నారు.

# దళారుల చేతిలో పత్తి రైతులు చిత్తు

.సిసిఐ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రైతుల డిమాండ్

**చందూరు రూరల్,27అక్టోబర్,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం సిసిఐ కేంద్రాన్ని ప్రారంభించకపోవడంతో చందూరు మండలంలోని పత్తి రైతులు దళారులను అమ్ముకోవాల్సి వచ్చింది.దీంతో వారు దళారుల చేతిలో మోసపోతున్నారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరకంటే తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు విక్రయిస్తున్నారు.సిసిఐ కేంద్రం ఓపెన్ చేస్తే ఒక క్వింటాల్‌కు 7525 రూపాయలు తెలంగాణ ప్రభుత్వం పత్తిని కొనుగోలు చేస్తుంది. దళారులు, ప్రైవేటు పత్తి కొనుక్కునేవారు 6 వేలకు పత్తిని రైతులవద్ద కొంటున్నారు.రైతులవద్ద డబ్బులు లేక సిసిఐ కేంద్రం ఓపెన్‌కాక రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో దళారులకు అమ్ముకోవాల్సి వస్తోంది.రైతులు పత్తి కూలీలకు,పంట కోసం చేసిన అప్పులు తీర్చడంకోసం వారు మధ్య దళారులకు పత్తిని తక్కువ ధరకు అమ్మక తప్పడంలేదు.ఎప్పుడు సిసిఐ కేంద్రాలు ప్రారంభిస్తారో తెలియక , చేసిన అప్పులకు పెరిగిపోతున్న వడ్డీలతో మానసికంగా కృంగిపోతూ ఆంధోళతో రైతులు ప్రైవేటు వ్యక్తులకు తక్కువ ధరకు పత్తిని విక్రయిస్తున్నారు.వీరి అవసరాలను గమనించిన దళారులు సైతం రైతులను మోసం చేస్తున్నారు.దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.తక్షణమే ప్రభుత్వం చందూరు మండలంలో సిసిఐ కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని అధికారులను రైతు సంఘాలు ,రైతు సోదరులు వాపోతున్నారు.పత్తిని ఏరే కూలీలు ఒక కిలోకి 13నుంచి 18 వరకు తీసుకుంటున్నారు. ఏరిన పత్తి రెండు మూడు రోజుల తరువాత అమ్మితే క్వింటాలుకు 10కిలోలు తరుగుడు వస్తుందని,దీంతో రైతులు నష్టపోతున్నట్లు రైతులగోడును పట్టించుకుని అధికారులు తక్షణమై సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధంకావాలి

నార్కట్‌పల్లి,అక్టోబర్ 27 ప్రభాతవార్త




కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు మిర్యాల రాములు, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు అన్నారు.ఆదివారం నార్కట్‌పల్లి 18వ పట్టణ మహాసభ ఆఫీసులో కొప్పు శ్రవణ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాజీ ఎంపిపి కల్లూరి యాదగిరితో కలిసి పాల్గొని మాట్లాడారు.అంతకుముందు జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నార్కట్‌పల్లి టౌన్‌లో నిర్మాణంలో ఉన్న రోడ్డును త్వరితగతిన పూర్తి చేయాలని, బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టును పూర్తి చేయాలని , పట్టణంలో ఉన్న పరిశ్రమలలో 80 శాతం స్థానిక యువతకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు చింతపల్లి బయ్యన్న, దండు రవి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, అర్వం శ్రీను, ఆమనగంటి నరేష్, కృష్ణ, వేణు, దుర్గయ్య, మాసంపల్లి సైదులు, మంద మారయ్య, పల్లె అశోక్, సుగ్రీవులు, శాఖ సభ్యులు పాల్గొన్నారు.

## సత్తయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన బండ

**నార్కట్‌పల్లి,అక్టోబర్ 27 ప్రభాతవార్త** ఇటీవలి మాతృవియోగం పొందిన



నక్కలపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి చినేటి సత్తయ్య కుటుంబ సభ్యులను మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ బండ నరేందర్ రెడ్డి పరామర్శించారు.ఆదివారం ఆయన మాతృమూర్తి చినేటి పెంటమ్మ దశదిన కర్మకు హాజరయి ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఆయన వెంట పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కనుకు అంజయ్య, మాజీ సర్పంచ్ ఈద మాధవి నరసింహ తదితరులు ఉన్నారు.

## బ్రహ్మకుమారీస్ సెంటర్‌లో ఘనంగా దీపావళి ఉత్సవాలు

చౌటుప్పల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త



చౌటుప్పల్ పట్టణంలోని బ్రహ్మకుమారీస్ సెంటర్‌లో దీపావళి ఉత్సవాలను ఆదివారం మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి వేడుకలను ప్రారంభించి మాట్లాడుతూ స్వర్ణలత ఆధ్వర్యంలో ఈ ప్రాంతంలో బ్రహ్మకుమారీస్ సెంటర్‌లో దీపావళి వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. వేడుకల్లో బ్రహ్మకుమారీస్ సెంటర్ సునీతదిది, బొబ్బిళ్ల మురళి, సూరపల్లి రఘుపతి, లక్ష్మీపతి, సత్య నారాయణ, సూర్య నారాయణ, కనకరాజు, ముత్యాలు, వరలక్ష్మీ, భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పీ కార్యకర్తల మహాసమ్మేళనాన్ని విజయవంతం చేద్దాం

...మండల అధ్యక్షులు లింగాయన్



**చందూరు,27అక్టోబర్,ప్రభాతవార్త:** చందూరు మండల ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 3న ఆదిభట్లలో జరిగే కార్యకర్తల మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని దోనిపాముల, తుమ్మలపల్లి గ్రామాల్లో ఆదివారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా చందూరు మండల అధ్యక్షులు నేరెళ్ల లింగాయన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 90శాతం బిసి,ఎస్సీ , ఎస్టీ పీడిత ప్రజల ఆత్మగౌరవం,అధికారం కోసం అగ్ర కుల భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేయడానికై 2023 మార్చి 15వ తేదీన ధర్మసమాజ్ పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు.ఇప్పటికీ అణగారిన వర్గాల ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి ,భూమి ఇల్లు అనే మౌలిక అంశాలు ఎక్కడా అందలేదన్నారు.అణగారిన వర్గాల జీవితాలు మార్చడానికి ధర్మసమాజ్ పార్టీ అనే రాజకీయ వేదిక ఏర్పడిందని, పార్టీ నిర్మాణం సమీక్ష భవిష్యత్తు కార్యాచరణ కోసం డిఎస్పీ మహాసమ్మేళనాన్ని నిర్వహించబోతుందని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు విధిగా కార్యక్రమానికి రావాలని వారు పిలుపునిచ్చారు.మహాసమ్మేళనం అనంతరం భారీ సామాజిక పోరాటానికి పార్టీ సిద్ధం అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి మండల నాయకులు రాజేష్,సుమన్,వెంకటేష్, రాజ్‌కుమార్, ప్రశాంత్, నర్సింహా,రవి,గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## కేబుల్ సేవలతో పాటు ఇంటర్‌నెట్ సేవలు హర్షణీయం



నార్కట్‌పల్లి,అక్టోబర్ 27 ప్రభాతవార్త

ఇంటర్‌నెట్ సేవలు, కేబుల్ టీవీ పేవలు కలిపి వినియోగదారులకు తక్కువ ధరలకే అందించడం అభినందనీయమని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.ఆదివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో కేబుల్ ఆపరేటర్ గూడూరు అంజిరెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన జి.ఎస్.ఫైబర్ నెట్ సేవలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వినియోగదారులకు ఆర్థిక భారం పడకుండా అటు కేబుల్, ఇటు ఇంటర్‌నెట్ సేవలను ఒకే చోటు నుండి అందించాలనే ఆలోచన చేసిన నిర్వాహకులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.జిల్లాలోనే మొదటి సారిగా నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో రెండు సర్వీసులను ఏక కాలంలో అందించడం శుభ పరిణామం అని ఉమ్మడి నల్లగొండ జిల్లా కేబుల్ ఆపరేటర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బదులగు ఉపేందర్ యాదవ్ అన్నారు.ఈ సేవలు పొందడం వల్ల 24 గంటలు 365 రోజులు ప్రజలు నిరంతరాయంగా ఇంటర్‌నెట్ మరియు కేబుల్ సర్వీసులు పొందగలరని అన్నారు.ప్రజలకు ఇన్ని సేవలను అందిస్తున్న తమపై జిఎస్టీ భారాన్ని తగ్గించాలని కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, మాజీ ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, సామ కొండల్ రెడ్డి, జెర్రిపోతుల భరత్, ఎస్.కె.సమ్మద్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, కేబుల్ ఆపరేటర్ల సంఘం నాయకులు వాస విద్యాసాగర్, జెల్లా వెంకటేశ్వర్లు, పాటి వెంకట్ రెడ్డి, నడింపల్లి శ్రీహరి, కొప్పు శ్రవణ్, యాదగిరి రెడ్డి, కట్టంగూరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

**చింతపల్లి,27అక్టోబర్,ప్రభాతవార్త:** అఖిల భారత యాదవ సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గంగల వెంకటయ్యకు చింతపల్లి గ్రామ శ్రీకృష్ణ యాదవ సంఘం ఆదివారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి యాదవ సంఘం అధ్యక్షులు నేతళ్ల సైదేశ్వర్‌యాదవ్, బిమనమోని యాదయ్య, శివర్ల రమేష్ యాదవ్, బీమల వెంకటేష్ యాదవ్,పిల్లి మల్లేష్, కదారి అనిల్‌యాదవ్, శివర్ల నగేష్,ఇదమోని శ్రీకాంత్‌యాదవ్, రవి యాదవ్, జానిగల నాగరాజు యాదవ్, సోమేష్ యాదవ్, నాగరాజు యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



## వాద్య కళాకారుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**చౌటుప్పల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త** చౌటుప్పల్ మండలం వంతంగి గ్రామానికి చెందిన తబలా వాద్య కళాకారుడు బుద్ద విజయ్‌కుమార్ ఇటీవల గుండె పోటుకు గురై మృతి చెందాడు. వాద్య కళాకారుడిని ఆదుకునేందుకు తమవంతుగా సహాయం గా కీ బోర్డు ప్లేయర్ వేణు, ఒర్సు గిరి, రిథమ్ ప్యాడ్ ప్లేయర్ మాస్టర్ హమీద్‌లు తోటి కళాకారుడిని ఆదుకునేందుకు చందాల రూపేన సమకూర్చిన రూ.లక్షను మృతుని కుమార్తె హరిత పేరుమీద పోచంపల్లి బ్యాంకులో డిపాజిట్ చేసి బాండ్‌ను ఆదివారం హరితకు అందజేశారు.



# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కొప్పోలు గ్రామ నూతన కమిటి

*కేతేపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*
ఆగస్టు 1వ తేదిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ చేయాలని రాష్ట్రాలకు అప్పజెప్పడం జరిగినది అదేవిదంగా మాలలు తక్కువ మాదిగలు ఎక్కువ ఉన్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కావున మనం మాలల అందరం ఏకమై ముందుకు తరలి రావాలని మన పిల్లల భవిష్యత్తు కొరకు ఎస్సీ వర్గీకరణ అడ్డుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కమిటి చైర్మన్ గోలి సైదులు రేఖల సైదులు చైర్మన్ తెలుగుమల్ల యాదగిరి కోచైర్మన్ గాలి రవికిషన్, కో చైర్మన్ కేతేపల్లి మాల మహానాడు అధ్యక్షుడు మెరుగుమల్ల బిక్షం ఆధ్వర్యంలో ఆదివారం కేతేపల్లి మండలం కొప్పోలు గ్రామంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి గ్రామ కమిటిని ఎన్ను కోనున్నారు. కొప్పోలు ఎస్సీ మాల గ్రామ కన్వీనర్‌గా మండల కన్వీనర్‌గా మండల రవి కో కన్వీనర్ నాగెల్లి జానకి రాములు కో కన్వీనర్ చింతమల్ల కిరణ్ కో కన్వీనర్ కర్ర బాలయ్య కో కన్వీనర్ సిద్దిమల్ల నరేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చింతమల్ల లింగస్వామి అప్పయ్య సతీష్ సర్వయ్య వెంకటయ్య, సైదులు, ప్రభాకర్, మురళి, శంకర్, దేవేందర్, నరేష్, సందీప్ కుమార్, హరీష్ కుమార్, శ్రావణ్ కుమార్, శ్యాంప్రసాద్, శ్రీను, శ్యాంప్రసాద్, రామచంద్రు, అంజయ్య, రవి, బక్కయ్య, రమేష్, అలెగ్జాండర్, రామయ్య, పాపులు జానకిరాములు,



సందీప్ కుమార్, కిరణ్, శ్రవణ్ కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పూలమాల వేసి నివాళులర్పించిన దైద రవీందర్

*కేతేపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామశాఖ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు బత్తుల సంజీవరెడ్డి సోదరుడైన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బత్తుల వేమారెడ్డి అకాల మరణం చెందంతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు మాచర్ల శ్రీనివాస్, బొజ్జ రత్నం, పరమేష్, సుధీర్, పరశురాం, నవీన్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి అందజేత

*కేతేపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*



కేతేపల్లి గ్రామానికి చెందిన జటంగి లలిత తండ్రి ముత్తయ్య హైద్రాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో వైద్య ఖర్చుల కొరకు అవసరమైన రూ.2,50,000లు ఎల్‌ఓసి ద్వారా ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అందజేశారు.

## పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

*కేతేపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలం రాయినిగూడెంకి చెందిన బత్తుల హేమారెడ్డి అనారోగ్యంతో మరణించగా ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## 28న బిసి రాష్ట్ర స్థాయి సదస్సు

*చిట్యాల, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*
హైద్రాబాద్‌లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఈనెల 28న బిసి రాష్ట్ర స్థాయి సదస్సును నిర్వహించనున్నట్లు చిట్యాల మండల బిసి హక్కుల సాధన సమితి అధ్యక్షుడు రావుల చినవెంకన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు బిసిలంతా అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. బిసిలకు చట్ట సభల్లో జనాభా ప్రతిపాధికన రిజర్వేషన్లు కల్పించాలని కుల గణన అనంతరం స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలనే అంశాలతో సదస్సును నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ బిసి సదస్సుకు పార్టీలకతీతంగా బిసిలంతా తరలిరావాలని ఆయన కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

*కేతేపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలం గుడివాడ గ్రామానికి చెందిన రాచకొండ కిష్టయ్య కుమార్తె వివాహం ఆదివారం జరుగగా అట్టి కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## జన్మదినం సందర్భంగా అనాధ ఆశ్రమంలె పండ్ల పంపిణీ



**నకిరేకల్ 27 ప్రభాతవార్త** నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గల తాటికల్ రోడ్‌లోని అవాధ ఆశ్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అజయ్‌కుమార్ యాదవ్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామి జన్మదినాన్ని పురస్కరించుకోని పండ్లు పంపిణీ చేసి స్పూర్తిదాయక కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంజన్‌కమార్ యాదవ్ మాటా ్లడుతూ సేవా కార్యక్రమాలు మన సమాజం పట్ల బాధ్యతను గుర్తు చేశాయి. మన రాష్ట్ర అధ్యక్షులు వెంకటప్వామి ఆదర్శాన్ని పాటిస్తూ ఈ కార్యక్రమం చేపట్టడం గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నకిరేకల్ మండల వైస్ ప్రెసిడెంట్ ఏకుల గణేష్, శ్రీను, శివ, సాయి, చింటు, వినయ్‌లు పాల్గొన్నారు.





## చిట్యాలలో బిజెపి సభ్యత్వ నమోదు

*చిట్యాల, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*



చిట్యాల మున్సిపాలిటీలో ఆదివారం నిర్వహించిన బిజెపి పార్టీ సంస్థాగత సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో చిట్యాల పట్టణాన్ని ముందంజలో ఉంచా లన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్థాయిలో బిజెపి సభ్యత్వ నమోదును అధిక సంఖ్యలో చేయించాలని ఆయన సూచించారు. ఆ పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు చికిలంమెట్ల అశోక్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు గుంటోజు నాగచారి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దండ శ్రీనివాస్‌రెడ్డి, సామ మహేందర్‌రెడ్డి, రాంచందర్ పాల్గొన్నారు.

## అంజయ్య కుటుంబానికి ఆర్ధికసాయం

*నకిరేకల్ 27 ప్రభాతవార్త*



తమకు అత్యంత ఆత్మీయుడు దూరమయ్యాడని కన్నీటి పర్యంతమైన నకిరేకల్ మాజీ ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు దంపతులు, తమ సొంత గ్రామం మంగళపల్లికి చెందిన తమకు అత్యంత ఆత్మీయులు కందికంటి అంజయ్య ఇటీవలే ఆకాల మరణం చెందగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తక్షణ ఖర్చుల నిమిత్తం రూ.50,000 ఆర్థికసాయం అందజేసిన ఎంపిపి దంపతులు. తనకున్న పరిజ్ఞానంతో నిరంతరం తన ఆలోచనలతో మాకు వెన్నుదన్నుగా నిలిచిన అంజన్న దూరమవడం మాకు తీరనిలోటని వారు బావోద్వేగానికి లోనయ్యారు. వారితో పాటు పిఏసిఎస్ డైరెక్టర్స్ బచ్చుపల్లి బుజంగరావు, గొడ్డెటి సైదులు, మాజీ ఉప సర్పంచ్ చింతల శ్రీను, మాజీ ఎస్ఎంసి చైర్మెన్ గునగంటి సురేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు పూల శ్రీకాంత్, గుండాల సోమయ్య, బొల్లెద్దు లక్ష్మయ్య, లింగయ్య, రాఘవులు, అంజయ్య. రమేష్, యల్లయ్య, భిక్షం, శంకర్, ఉపేందర్, సుధాకర్, సైదులు, నాగయ్య, సతీష్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**పరకాల,ప్రభాతవార్త:** పరకాల పట్టణానికి చెందిన ఓ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు దాసరి రమేష్ కూతురు వివాహం ఆదివారం పట్టణంలోని లలిత కన్వెన్షన్‌లో జరిగింది. ఈ వివాహానికి హాజరయిన పరకాల మాజీ శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, మాదారం పీఏసీఎస్ చైర్మన్ నల్లెల లింగమూర్తి, బీఆర్ఎస్ పట్టణ అద్యక్షురాలు గంట కళావతి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుడా ఏర్పాటుకు నోటిఫికేషన్

## మౌలిక వసతుల కల్పనకు చర్యలు
## సుడా పరిధిలోకి ఐదు మున్సిపాలిటీలు 264 గ్రామాలు
## ఉత్తర్వులు జారీ చేసిన పురపాలక శాఖ
## మరింత అభివృద్ధికి అవకాశం

ప్రభాతవార్త, సూర్యాపేట :

గ్రామాల్లో, మున్సిపాలిటీలో సౌకర్యాల మెరుగుకు, మౌలిక వసతుల కల్పనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. ఇప్పటికే గ్రామాల అభివృద్ధికి, మున్సిపాలిటీల పురోభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేస్తూ చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. గ్రామాలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి సాధిస్తుంది. ఈ క్రమంలోనే గ్రామాలు, మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వము ప్రణాళికను రూపొందించి ముందుకు సాగుతుంది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సూర్యాపేట అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా) ఏర్పాటు చేస్తూ ప్రభుత్వము నోటిఫికేషన్ జారీ చేసింది. సూర్యాపేట జిల్లా కేంద్రంగా సుడా ఏర్పాటు అవుతుంది. సుడా పరిధిలోకి జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలు 264 గ్రామపంచాయతీలు వచ్చే విధంగా నోటిఫికేషన్ విడుదల చేస్తారు. సుడా ఏర్పాటుకు మున్సిపాలిటీలు, గ్రామ ౧పంచాయతీల వివరాలను తయారుచేసి అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయగా ఉన్నత అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. ఆ తర్వాత సుడా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వము నోటిఫికేషన్ విడుదల చేయడంతో పాటు మునిసిపల్ శాఖ ఉత్తర్వులు కూడా జారీ చేసింది. జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలు హుజూర్‌నగర్, కోదాడ, నేరేడుచర్ల, తిరుమలగిరి, సూర్యాపేట మున్సిపాలిటీలు సుడా పరిధిలోకి రానున్నాయి. అంతేకాకుండా జిల్లాలోని 264 గ్రాముపంచాయతీలు కూడా సూడా పరిధిలోకి వస్తాయి. ఇక మున్సిపాలిటీలు, గ్రాముపంచాయతీలు మరింత అభివృద్ధికి నోచుకోనున్నాయి. పూర్తి స్థాయి మౌలిక సౌకర్యాలు కల్పించనున్నారు. గతంలో హెచ్ఎండిఏ విజయవంతమై అభివృద్ధి సాధించిన విధంగానే రాష్ట్రంలోని ప్రధాన నగరాలను విస్తృత పరిచి రహదారుల నిర్మాణం, నీటి సరఫరా, ఉద్యోగ అవకాశాలు, శాటిలైట్ టౌన్ షిప్పులుగా ఆధునీకరించే ప్రణాళికలో భాగంగా మొదటగా సూర్యాపేట పట్టణాన్ని సుడాగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. సూర్యాపేట అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో టౌన్సిప్‌లుగా రూపాంతరం చెందుతాయి. పట్టణంలో వివిధ రకాల కంపెనీలను ఏర్పాటు చేసి యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. సుడాకు కలెక్టర్ ఛైర్మన్‌గా, ప్రిన్సిపల్ సెక్రెటరీ, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, డైరెక్టర్ ఆఫ్ టౌన్ కంట్రోల్ ప్లానింగ్ అధికారులు సభ్యులుగా ఉంటారు. సుడాతో మౌలిక సౌకర్యాలైన డ్రైనేజీ, మంచినీటి సరఫరా, విద్య, వైద్య సౌకర్యాల మెరుగు తదితర వసతులను కల్పిస్తారు. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామ ౧పంచాయతీలు ఉండగా 264 పెద్ద గ్రాముపంచాయతీలు సుడా పరిధిలోకి వస్తాయి. సుడా పరిధిలోకి వచ్చిన మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు పనుల నిమిత్తం సుడా కార్యాలయానికి వెళ్లాల్సి ఉంటుంది. అభివృద్ధి పనులకు, ఇళ్ల నిర్మాణానికి అనుమతులు కావాలంటే సుడా కార్యాలయానికి వెళ్లాల్సి ఉంటుంది. సూర్యాపేట జిల్లా కేంద్రంలో సుడా ఏర్పాటుకు పురపాలక శాఖ జీవో నెంబర్ 176 విడుదల చేసింది. సుడా ఏర్పడితే కొంత ఇబ్బందులు కలుగుతాయని విమర్శలు వస్తున్నాయి. సుడా పరిధిలోకి వచ్చిన మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలకు ఇప్పుడు వచ్చే ఆదాయము 10 శాతం కూడా రావడము కష్టం అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ సూర్యాపేట అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ సుడా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయడం పట్ల కార్యాచరణ రూపొందించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

# అపూర్వంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నేరేడుచర్ల అక్టోబర్ 27 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983-84వ సంవత్సరంలో 10వ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారంఅత్యంత ఉత్సాహంగా ఉల్లాసంగా సమ్మేళనాన్ని నిర్వహించారు. అప్పటి గురువులు అయ్యగారు, సోమయ్య, మున్వర్ బేగంలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అప్పటి తీపి గుర్తులను గుర్తు చేసుకున్నారు. పాఠశాలలో నేమ్ బోర్డు రాయించారు. ఈ సంవత్సరం 10వ తరగతి ప్రథమ, ద్వితీయ ర్యాంకులుసాధించిన విద్యార్థులకు రూ.1500లు, రూ.1000ల బహుమానాన్ని పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఒరుగంటి మురళి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సయ్యద్ బాబా, వెంకటరెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, సీతారాం, జానకమ్మ, జయమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.




# గిరిజన భవన్‌కు భూమి కేటాయించాలి

## మాజీ ఎంపిపి తాటికొండ సీతయ్య

తుంగతుర్తి 27 ప్రభాతవార్త

గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తుంగతుర్తి మండల కేంద్రానికి మంజూరైన గిరిజన భవన్‌కు రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గిరిజన భవన్‌కు భూమి కేటాయించాలంటూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అప్పటి శాసన సభ్యులు తుంగతుర్తిలో కోటిన్నర రూపాయలతో గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ భవనం మంజూరు చేయడం జరిగిందన్నారు. నిర్మాణం కోసం టెండర్ ప్రక్రియ కూడా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. నూతన ప్రభుత్వం ఏర్పడి 10 నెలలైన స్థలం కేటాయించడంలో నిర్లక్ష్యం వహించడం వలన నిర్మాణం ప్రారంభం కాలేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్థలం కేటాయించే విధంగా రెవెన్యూ అధికారులను ఆదేశించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గండగాని రాములుగౌడ్, గిరిజన మాజీ ప్రజాప్రతినిధులు విరోజినాయక్, నరేష్ నాయక్, యాకు నాయక్, పుణ్య నాయక్, శంకర్ నాయక్, గాజుల యాదగిరి, మాజీ సర్పంచ్ వెంకన్న నాయక్, ఉప్పుల నాగమల్లు, మల్లేష్, గోపగాని వెంకన్న, మట్టిపెల్లి వెంకట్, చింతకుంట్ల మనోజ్, వీరు, రవి తదితరులు పాల్గొన్నారు.



# రాములమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

చిట్యాల రూరల్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన నెల్లికంటి రాములమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మలో జిల్లా కాంగ్రెస్ నాయకురాలు అంతటి పారిజాత నర్సింహాగౌడ్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతిని తెలిపారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం రాములమ్మ కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, పాల సంఘం ఛైర్మన్ మారగోని యాదయ్య, నాయకులు ఏనుగు పద్మారెడ్డి, కాటం సత్తయ్య, అరూరి నర్సింహా, కర్నూరి అంజిరెడ్డి, సుర్కంటి శంకర్ రెడ్డి, అంశల శ్రవణ్‌కుమార్, ముడుపు యాదిరెడ్డి, కూరాకుల సురేష్, వీరమల్ల మల్లేష్, తోటకూరి లింగస్వామి, మేడిరాజు గోలి అరవింద్, గోలి సురేష్, బైకాని మహేష్, బైకాని స్వామి, మేడి సిద్దు తదితరులు పాల్గొన్నారు.



# నేడు శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

## - ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ ధర్మకర్తలు

నేరేడుచర్ల అక్టోబర్ 27 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని విద్యానగర్‌లో శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 28న కళ్యాణ మహోత్సవాన్ని అత యంతఅంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ కమిటి ధర్మకర్తలు పాల్వాయి శ్రీనివాస్, పాల్వాయి రమేష్‌లు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఆలయ పూజారి ఇరువ ంటిశ్రీనివాసశాస్త్రి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, పుష్పార్చన నిర్వహించిన అనంతరం కళ్యాణ మహోత్సవాన్ని వేదమంత్రాలతో సాంప్రదా య సిద్దంగా ఘనంగా నిర్వహించనున్నారు. కళ్యాణం అనంతరం మహా అన్నదాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.



# బెటాలియన్ పోలీసుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నల్గొండ, అక్టోబర్ 27, ప్రభాతవార్త :

గత కొద్ది రోజులుగా బెటాలియన్ పోలీసులు తమ కుటుంబాలతో చేస్తున్న ఆందోళనల పట్ల నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆదివారం తమ ఆవేదన వ్యక్తం చేశారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బెటాలియన్ పోలీసుల మహిళలు చిన్న పిల్లలతో సహా రోడ్డెక్కి తమ సమస్యల పట్ల ఆందోళన చేయటం అత్యంత బాధాకరం అని అన్నారు. ప్రభుత్వం వారి సమస్యలను సానుభూతితో అర్థం చేసుకొని పరిష్కరించవలసి ఉన్నది కానీ వారి సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారి పట్ల అమానుషంగా ప్రవర్తిస్తుందని అన్నారు. తాము నిన్న 12వ బెటాలియన్‌లో ఆందోళన చేస్తున్న వారిపట్ల సానుభూతిగా వారిని పరామర్శించడానికి వెళ్ళినప్పుడు పోలీసులు తమ పట్ల దౌర్జన్యంగా ప్రవర్తించి అరెస్టు చేశారని ఇది ఏరకమైన ప్రజాస్వామ్యమని అన్నారు. చరిత్రలో ఇంతవరకు ఎప్పుడు కూడా పోలీసులు యూనిఫామ్స్‌తో ఆందోళన చేసిన దాఖలాలు లేవని ప్రభుత్వం వీరి సమస్యలపట్ల నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం వలనే వారు ఆందోళనకు దిగవల్సి వచ్చిందని అదేవిధంగా కొంత మంది పోలీస్ ఉన్నతాధికారులు కింది స్థాయి అధికారులు వారి ఆందోళన పై రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం, కించపరిచే విధంగా మాట్లాడటం పోలీసులే పోలీసుల పట్ల ఈ విధంగా ప్రవర్తించడం శోచనీయమని అన్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు ప్రభుత్వం వారి సమస్యలను సానుభూతితో పరిష్కరించి వారికి న్యాయం చేయాలని అదేవిధంగా సస్పెండ్ చేసిన పోలీసులు అందర్ని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కంచర్ల డిమాండ్ చేశారు. వారి ఆందోళనకు తాము సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని తక్షణమే వారి సమస్యలు సానుభూతితో పరిశీలించి పరిష్కరించకుంటే వారితో కలిసి తాము కూడా ఆందోళనలో పాల్గొంటామని తెలిపారు.

# పదేళ్లలో బీఆర్ఎస్ చేయలేనిది తాము చేస్తాం: ఎంపీ చామల

### -దుర్మార్గ పాలనకు ప్రజలు చరమగీతం పాడారు: ఎమ్మెల్యే సామేలు

### -పొల్లుపొల్లు, పొట్టుపొట్టు నినాదాలతో ఓరెత్తిన మూసీ ఆత్మీయ సభ

<u>అడ్డగూడూరు ప్రభాతవార్త:</u>

పదేళ్లలో అధికారంలో ఉండి బీఆర్ఎస్ చేయలేని మూసీ ప్రక్షాళనను పదిమాసాల్లో తమ ప్రభుత్వం చేపట్టిందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మనాయికుంట వంతెన వద్ద స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మూసీ ప్రక్షాళన నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథులుగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కాలుష్యం, వ్యర్థాలు మూసీలోకి వదలడంతో భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ పరిశోధనలో వెల్లడైందన్నారు. ఈ నీటి వినియోగం వల్ల ప్రాణాంతక వ్యాధులతో మన భవిష్యత్తు తరాల బతుకు అంధకారం అవుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ 10 నెలలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు మంచి చేయాలని మూసీ ప్రక్షాళన చేస్తామంటే సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ మూసీ సుందరీకరణను బీఆర్ఎస్, బీజేపీ నాయకులు అడ్డుకోవాలని చూస్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తుండే విధంగా హైదరాబాద్ మూసి పరివాహ ప్రాంతాన్ని ఆధునిక సిటీగా తీర్చిదిద్దుతుంటే ప్రతిపక్షాలు ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోకుండా ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నాయని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు కట్టి లక్షన్నర కోట్లను అందిన కాడికి దోచుకుని, కాంగ్రెస్ ప్రభుత్వానికి డబ్బులు లేకుండా చేశారని ఆరోపించారు. రూ.7లక్షల కోట్ల అప్పుల తెలంగాణగా కేసీఆర్ కుటుంబం మిగిల్చిందన్నారు. కమిషన్లు తినే అలవాటు తమకు లేదని కమిషన్లకు అలవాటు పడ్డ బీఆర్ఎస్‌కు నిద్ర పట్టడం లేదని తెలిపారు. మూసీ మురికి నీటి నుంచి ప్రజలను కాపాడడమే ప్రభుత్వ లక్ష్యమని, సుందరీకరణ కోసం కాదని మూసీ నదికి పూర్వ వైభవాన్ని తెచ్చి గోదావరి జలాలతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని పేర్కొన్నారు. ముందుగా స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ.. దుర్మార్గ కేసీఆర్ పాలనకు ప్రజలు సమర గీతం పాడారన్నారు. రేవంత్ రెడ్డి ప్రజపాలనలో ప్రజలందరికీ మంచి జరుగుతుందని ఆయన తెలిపారు. మూసీ నదిని కడిగిన విధంగానే కేసీఆర్ కుటుంబాన్ని కడుగుతుమన్నారు. మానాయికుంట ఎక్స్ రోడ్ నుండి సభా స్థలం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఆత్మీయ సమ్మేళనంలో పొల్లుపొల్లు, పొట్టుపొట్టు అనే నినాదాలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో కాసోజు శంకరమ్మ, అన్నెపర్తి జ్ఞాన సుందర్, పీఏసిఎస్ చైర్మన్లు నిరంజన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్, సమరం రెడ్డి, వంగాల సత్యనారాయణ, నాయకులు ఇటికల చిరంజీవి, పత్రేపాటి యుగంధర్, నిమ్మానగోటి జోజి, పాశం సత్యనారాయణ, బాలెంల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.





# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### -అపోలో రీచ్ అధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)

<u>మిర్యాలగూడ, అక్టోబర్ 27 ప్రభాతవార్త</u>

పేద ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. అదివారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ గ్రామంలో అపోలో రీచ్ అధ్వర్యంలో దివంగత నాయకుడు సజ్జల వెంకట్‌రెడ్డిజ్ఞాపకార్థం వారి కుమారుడు సజ్జల గణపతిరెడ్డి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్‌ప్రారంభించి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, పేదలకు విద్య వైద్యం అందించేందుకు యువత ముందుకు రావాలని కోరారు. యువకుల అలోచనకు తమవంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చిన అపోలో రీచ్ అసుపత్రి యాజమాన్యాన్నిఅభినందించారు. కార్పొరేట్ అసుపత్రులు ఇలాంటి కార్యక్రమాల ద్వారా పేద ప్రజలకు చేరువ కావాలని అకాంక్షించారు. వైద్య శిబిరం ఇంచార్జి సజ్జల రాజిరెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ అపోలో రీచ్‌లో అరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా అత్యాధునిక వైద్యం ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. వైద్యులు మదులాల్, శశిలు ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగా, రవి, పిఆర్ఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.





# మూసి ప్రక్షాళన అభివృద్ధికి మేము మద్దతిస్తాం

### -మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి

<u>భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:</u>

మూసీ నది ప్రక్షాళన చేసి సుందరీకరణ చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులకు దండేసి దండం పెడతామని మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పార్టీ సుధాకర్ రెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళన సుందరీకరణ పేరుతో ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న పేద ప్రజలను ఎఫ్టిఎల్ బఫర్ జోన్ అనే పేరుతో రోడ్డున పడేసి వాళ్లను అనేక ఇబ్బందులు పెడుతున్నారని, ముందుగా మూసీ నది పేరుతో ఇండ్లను కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్ళను పంపిణీ చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు సీత వెంకటేష్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు సామ రవీందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్వామి మరణం సాహిత్యానికి తీరని లోటు

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

<u>నల్గొండ, అక్టోబర్ 27, ప్రభాతవార్త :</u>

కవి రచయిత ఉపాధ్యాయుడు డాక్టర్ మండల స్వామి ఆకస్మిక మరణం తెలుగు సాహిత్యానికి తీరని లోటని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సింరెడ్డి అన్నారు. సృజన సాహితీ ఆధ్వర్యంలో ఆదివారం నల్లగొండలో జరిగిన మండల స్వామి సంస్మరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పెరుమాళ్ళ ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ మండల స్వామి సాహిత్యం ప్రజలకు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తుండు కృష్ణ, కౌండిన్య, డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి, మునాస్ వెంకట్, డాక్టర్ సాగర్ల సత్తయ్య, బండారు శంకర్, గడ్డం శ్రీను, కాసుల ఆంజనేయులు నకిరేకంటి శ్రీనయ్య, శ్రీకళ రామమూర్తి పెరుమాళ్ళ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నృసింహుని నిత్య కల్యాణం

<u>మఠంపల్లి అక్టోబర్ 27 ప్రభాతవార్త</u>

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్య లు, బదరీ నారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బొత్త వెంకటేశం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత

<u>తుర్కపల్లి ప్రభాతవార్త:</u>

తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన తప్పుడు నరసయ్య మరణించడంతో ఆయన కుటుంబానికి బొత్త వెంకటేశం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు బొత్త రాములు ఆదివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాప పెద్ద గొల్ల కృష్ణయ్య, ఆలేటి శ్రీశైలం, సిరిగిరి నరసయ్య, ఆవుల చంద్రయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



# వికలాంగులకు ప్రభుత్వం వెంటనే 6వేల పెన్షన్ ఇవ్వాలి

### -రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త వెంకన్నయాదవ్

*మిర్యాలగూడ, అక్టోబర్ 27 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు వెంటనే రూ.6016లు పెన్షన్ ఇవ్వాలని విహెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త వెంకన్నయాదవ్ అన్నారు. ఆదివారం మిర్యాలగూడ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమీక్షా సమావేశాన్ని విహెచ్‌పిఎస్ ఎండి అహ్మద్‌ఖాన్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకన్నయాదవ్ మాట్లాడుతూ వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని, స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్‌కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఐదుశాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. వికలాంగుల రాష్ట్ర నాయకులు ఎండి అహ్మద్‌ఖాన్ మాట్లాడుతూ 2016 చట్టం అమలు చేయాలని, వివాహ ప్రోత్సహక బహుమతిగా రూ.5లక్షలు ఇవ్వాలని,డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలని, 40శాతం ఉన్న వికలాంగులకు మోటర్‌సైకిల్ ఇవ్వాలని, బ్యాంక్ కాన్సెప్ట్ లేకుండా ఐదులు ఇవ్వాలని, ప్రైవేట్ సంస్థల్లో వికలాంగులకు



ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వజ్రగిరి అంజయ్య, సీనియర్ నాయకులు మేక నాగరాజు, పాల్వాయి సుధాకర్,మహిళా అధ్యక్షురాలు చైతన్యరెడ్డి, దర్శంన సైదులు, సురేష్, మదన్‌మోహన్,సైదులు, వెంకన్న, జమీలబేగం, సాజిద్, నజీరుద్దీన్‌బాబా, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటకు అధికార కాంగ్రెస్ పార్టీ సాగునీరు తెస్తే స్వాగతిస్తాం.... లేకపోతే ఉద్యమిస్తాం

### -బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్

*రాజాపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త :*

రాజాపేట మండలానికి మండలానికి మూడు నెలల్లో సాగునీరు అందిస్తే అధికార కాంగ్రెస్ పార్టీని స్వాగతిస్తామని లేకపోతే అఖిలపక్షంతో కలిసి రైతు ఉద్యమం చేపడుతామని, బోనస్ అందిస్తూ ధాన్యం కొనుగోళ్ల వెంటనే ప్రారంభించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ సత్తా చాటేందుకు కార్యకర్తలు సమాయత్తం కావాలని యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు పాశం భాస్కర్ అన్నారు. రాజాపేట మండల కేంద్రంలో ఆదివారం భారతీయ జనతా రాజాపేట మండల బీజేపీ అధ్యక్షులు దాచేపల్లి రాజు అధ్యక్షతన విలేకరుల సమావేశంలో బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షులు పాశం భాస్కర్ మాట్లాడుతూ సాగునీటి జలాలు తపాసుపల్లి గంధమల్ల ద్వారా ఆలేరు నియోజకవర్గంలో ఉన్న గొలుసు కట్టు చెరువులన్నింటిని తక్షణమే నింపాలని, ఈ పని అధికార పార్టీ చేసిన వెంటనే భారతీయ జనతా పార్టీ స్వాగతిస్తుందని, లేదా ఇతర పార్టీలతోనైనా ప్రజా సంఘాలైన కలిసి పోరాటం చేయడానికి భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉందని



హెచ్చరించారు. తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా వడ్లకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు సంస్థాగత ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్నూరు అశోక్ గౌడ్, యాదగిరి గుట్ట మండల అధ్యక్షులు కర్రె ప్రవీణ్, రూరల్ గుంటుపల్లి సత్యనారాయణ, కొక్కొండ లక్ష్మినారాయణ, మెందు భగవాన్‌రెడ్డి, బండి సిద్దులు, బూరుగు శేఖర్‌రెడ్డి, బీరప్ప, లక్ష్మణ్, చంద్రమౌళి, వినోద్, శివ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన రాజాపేట మండల విద్యార్థులు

**-బాలుర విభాగం లో బొందుగుల విద్యార్థి ఇప్ప లోకేష్**

**-బాలికల విభాగంలో పాముకుంట విద్యార్థిని రెడ్డబోయిన సాహితి**

**-అభినందించిన మండల విద్యాధికారి చందా రమేష్**

*రాజాపేట, అక్టోబర్ 27 ప్రభాతవార్త :*



రాజాపేట మండలంలో ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి అండర్ 17 వాలీబాల్ విభాగంలో ఎన్నికయ్యారు. బొందుగుల ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి ఇప్ప లోకేష్, ఎస్.జి.ఎఫ్ అండర్ 17 వాలీబాల్ విభాగంలో వాలీబాల్ విభాగంలో ఎంపిక కాగా, పాముకుం ట ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతికి చెందిన రెడ్డబోయిన సాహితిలు ఆదివారం ఎన్నికయ్యారు. ఈ నెల 28 నుండి 30 వరకు పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో జరిగే 28వ రాష్ట్రస్థాయి అండర్ 17 వాలీబాల్ పోటీలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా తరుపున పాల్గొంటారని చెప్పారు. పావ ుకుంట విద్యార్థిని రెడ్డబ ోయిన సాహితిని ప్రోత్సహించి ప్రధానో పాధ్యాయులు చందా రమేష్, పీఈటీ ప్రభ, ఇతర ఉప ాధ్యాయ బృందంలను, బొ ందగుల విద్యార్థి ఇప్ప లోకేష్‌ను ప్రో త్సహ ిస్తూ ముందుకు తీసు కుపోతున్న పాఠశాల గెజిటెడ్ ప్రధ ానోపాధ్యాయులు ప్రభాకర్, పీఈటీఐలోని శోభారాణిలకు పాఠశాల ఉపాధ్యాయ బృందానికి రాజాపేట మండల అన్ని పార్టీల నాయకులు, రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు అభినందించారు. బొందుగుల పాఠశాల విద్యార్థి ఇప్ప లోకేష్, పాముకుంట విద్యార్థిని సాహితిల వలన రాజాపేట మండలం రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు రావడం గర్వంగా ఉందని అన్ని ఉపాధ్యాయ సంఘాలు సంతోషం వ్యక్తం చేశారు. లోకేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు.



## రాజాపేటలో మహిళా బృందం సామూహిక పారాయణం

*రాజాపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త :*

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి శ్రీమన్నారాయణ భజన బృందం సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం చేపట్టారు. ఆలయ అర్చకులు స్వాముల చలివేదుల వెంకట రామకృష్ణప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విష్ణు సహస్రనామార్చనలు, హనుమాన్ చాలీసా, గోవింద నామాలు, శ్రీలలిత సహస్రనామార్చనలు, పలు అర్చన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రజిత, భాగ్యలక్ష్మి,అరుణ, పార్వతి, ఉప్పల స్వప్న తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు మంగళహారతి నైవేద్య సమర్పణ చేశారు. తీర్థ ప్రసాద వితరణ జరిగింది. గ్రామ ప్రజల కోసం ప్రతి శనివారం పారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విష్ణు సహస్రనామ మహిళా బృందం సభ్యులు తెలిపారు.



## మిర్యాలగూడ వార్త

## రోలర్ స్కేటింగ్‌లో సత్తా చాటిన శతమన్యు

*మిర్యాలగూడ, అక్టోబర్ 27 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని ప్రముఖ స్త్రీల వైద్య నిపుణుల డాక్టర్ రమాదేవి-న్యాయవాది బట్టు వెంకటేశ్వర్లు(విటి)యాదవ్ కువ ారుడుబట్టు శతమన్యు అండర్-9 విభాగంలో అంతర్ పాఠశాల స్థాయిలో నిర్వహించిన రోలర్ స్కేటింగ్ పో టీల్లో సత్తాచాటి బంగారు పథకం సాధించినట్లువారు తెలిపారు. ఆదివారం స్థానికంగా విజేతను అభినందించిన సందర్భంగా మాట్లాడుతూ



పట్టణంలోని విశ్వభారతిస్కూల్‌లో నాల్గవ తరగతిచదువుతున్న అయన రోలర్ స్కేటింగ్ క్రీడపై తనకున్న మక్కువతో జిల్లా, రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎన్నో బహుమతులుపొందినట్లు తెలిపారు. శిక్షకుల ప్రత్యేక చొరవతో నైపుణ్యాన్ని పెంపొందించుకొని క్రీడకు మెరుగులు దిద్ది ఎన్నో ఉత్తమ పురస్కారాలుపొందాలని పలువురు అభిలాషించారు. చిచ్చర పిడుగు అయిన శతమన్యు రాష్ట్రస్థాయిలో బంగారు పథకం సాధించి మిర్యాలగూడ పేరునురాష్ట్రస్థాయిలో వినిపించేలా చేశారన్నారు. ఈ సందర్భంగా విజేతను పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు అభినందించారు.

## మానాయికుంటకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

*తిరుమలగిరి 27 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు నుండి ఛలో మానాయికుంట మూసీ ప్రక్షాళన రైతుల ఆత్మీయ సమ్మేళనం సభకు బయలుదేరిన తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు మరియు కాంగ్రెస్ నాయకులు బయలుదేరి వెళ్లారు. వెళ్లిన వారిలో వంగూరి అవిలయ్య, కడమంచి శ్రీను, కన్నెబోయిన లింగయ్య, దేశగాని నర్సయ్య, వంగూరి లింగయ్య, గొడిశాల మల్లయ్య, పత్తి మల్లయ్య, వజ్జ రాజమల్లు, మహిళలు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీను కుటుంబానికి రేగు సిద్ధులు బియ్యం అందజేత

*రాజాపేట, అక్టోబర్ 27 ప్రభాతవార్త :*

రాజాపేట మండల కేంద్రంకు చెందిన మెరుగు శ్రీను ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించగా ఆ కుటుంబానికి ఆదివారం రేగు సిద్దులు 50 కిలోల బియ్యం అందజేసి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పెంట సత్యం, చల్లాలపల్లి లక్ష్మణ్, శ్రీశైలం, నరేందర్, శ్రవణ్, మంకయ్య, శంకరయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు. రేగు సిద్దులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



# రుణమాఫీ నిధులను తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలి

**-బీజేపీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య గుప్తా**

*గుండాల ప్రభాతవార్త:*

అసంపూర్తిగా ఆగిపోయిన రుణమాఫీ నిధులను తక్షణమే రైతులకు మాఫీ చేయాలని బీజేపీ జిల్లా కోశాధికారి బుజ్జ సోమనరసయ్య గుప్తా డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన పార్టీ సభ్యత నమోదులో భాగంగా మండలంలోని నూనెగూడెం, మరిపడిగ, గంగాపురం, వెల్మజాల, కొమాృయిపల్లి గ్రామాల్లో పార్టీ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సభ్యత నమోదును ముమ్మరంగా చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోపు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికులు పనిచేయాలని పార్టీ కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఇంద్రమ్మ కమిటీల్లో రాజకీయ ప్రమేయం లేకుండా ఎంపిక చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాసంగి పంట కాలంలో సాగర్ నీటి ఇబ్బందులు లేకుండా నవాబుపేట రిజర్వాయర్ నుంచి సాగునీటి మండలం రప్పించి గుండాల మండలంలోని ప్రతి చెరువును నింపాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజాక్షేత్రంలో



ఎండగడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, పోచం సోమన్న, గౌరీ శ్రీనివాస్ గుప్తా, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు రావుల మల్లేశం, ప్రధాన కార్యదర్శి పింగళి విజయ రెడ్డి, బీజేవైఎం అధికార ప్రతినిధి మచ్చ వివాకర్ రెడ్డి, నాయకులు సింగారం సోమరాజు, తోటకూరి శ్రీకాంత్, అవినాష్ రెడ్డి, పగడాల అంబదాసు, పరమేశ్వరి, రేణుక, కోడెల రవి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# గుండాల మండల అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయించాలి

**-సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్**

*గుండాల ప్రభాతవార్త:*

మండల ప్రజల ఓట్లు వేయించుకొని చట్టసభలకు ఎంపికైన ప్రజాప్రతినిధులు ఈ ప్రాంత అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయించాలని సీపీఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఎం పార్టీ గుండాల మండల ఆరవ మహాసభలలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. గుండాల మండలం అన్ని రంగాల్లో వెనుకబాటుకు ఈ ప్రాంతం నుండి చట్టసభలకు ఎంపికైన ప్రజాప్రతినిధులే బాధ్యత వహించాలని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన మండలానికి సాగునీరు, విద్య, వైద్యం, రోడ్లు, రవాణా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ఇప్పటికైనా ఈ ప్రాంతం నుండి చట్టసభలకు ఎంపికైన పార్లమెంటు, శాసనసభ్యులు బడ్జెట్ ద్వారా తమకు వచ్చే నిధుల్లో గుండాల మండలానికి అధిక మొత్తంలో కేటాయించాలని డిమాండ్ చేశారు. పోతరబోయిన సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభల ప్రారంభంలో శాఖపురం



లింగయ్య పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు పైల్ల యాదిరెడ్డి, మోత్కూర్, గుండాల, అడ్డగూడూరు మండలాల పార్టీ కార్యదర్శులు గుండు వెంకటనర్సు, మద్దెపురం రాజు, బుర్రు అనిల్, గుండాల మండల కమిటీ సభ్యులు పోతనబోయిన అంజయ్య, మల్లెబోయిన బాలయ్య, ఎండి.ఖలీల్, అనంతుల పెదరామయ్య, శాఖపురం యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి వాసికి మహాత్మా జ్యోతిభా పూలే జాతీయ అవార్డు

**-సామాజిక రుగ్మతల బాధ్యత మరింత పెరిగింది**

**-కొడారి వెంకటేష్**

*భువనగిరి రూరల్ ప్రభాతవార్త:*

మూడు దశాబ్దాలుగా సమాజంలోని సామాజిక రుగ్మతల నిర్మూలనకు, పిల్లల హక్కుల రక్షణ, నాణ్యమైన విద్య కోసం, మహిళలకు, దివ్యాంగులకు, వయోవృద్ధులకు మనోధైర్యం కలిగిస్తూ, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం నిరంతరం కృషి చేస్తున్నందుకు మహాత్మా జ్యోతిభా పూలే జాతీయ అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని షోయబుల్లాఖాన్ హాల్లో బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర 7వ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన సినీ గేయ రచయిత, మౌనశ్రీ మల్లిక్ చేతుల మీదుగా మహాత్మా జ్యోతిభా పూలే జాతీయ పురస్కారం అందుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకు మహాత్మా జ్యోతిరావు పూలే జాతీయ అవార్డు రావడంతో సామాజిక బాధ్యత మరింత పెరిగిందని, నేడు సైన్స్ ఎంతో అభివృద్ధి చెందినా, ఆధునిక సమాజంలో బాణామతి, చేతబడి లాంటి మూడనమ్మకాలు ఉండడం విచారకరమని, మూఢనమ్మకాల నిర్మూలన కోసం చట్టం రావాల్సిన అవసరం ఉందన్నారు. వినియోగదారుల సంఘం బాధ్యునిగా నిత్యం దోపిడీకి, కల్తీకి గురవుతున్న వినియోగదారులను చైతన్యం చేస్తున్నామని, యువతీయువకుల కోసం స్వయం యుపాధి అవకాశాలపై వారికి అవగాహన కల్పిస్తూ, కేంద్ర, రాష్ట్ర




ప్రభుత్వాల పథకాలపై సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తున్నామని, మహిళలకు, దివ్యాంగులకు, వయోవృద్ధులకు అండగా ఉంటూ వారి హక్కుల రక్షణ కోసం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దళిత బహుజనుల హక్కుల పరిరక్షణ కోసం, వారి సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, రిజర్వ్ బ్యాంక్ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటో కరెన్సీ నోట్లపై ముద్రించాలనే ఉద్యమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. తన సామాజిక సేవలను గుర్తించిన బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కమిటీ చైర్మన్ నల్లా రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు.సుబ్రహ్మణ్యన్, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు ఎన్.డి.వెంకాయమ్మ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాధ్యులు ఎన్.ఫణికుమార్, అధ్యక్షులు ఎం ఎం గౌతమ్, రాష్ట్ర కమిటీ సభ్యులకు, జాతీయ అవార్డుల ఎంపిక కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ మహ్మద్ షానూర్ బాబా, సభ్యులు మైలారం జంగయ్య, ననుబాల మల్లయ్య యాదవ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన లతా మల్లేష్

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన మేకల కొమరమ్మ మరణించడంతో ఆమె కుటుంబానికి కొడారి లతా మల్లేష్ రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తోడేటి వెంకటేష్, శంకరయ్య, రఘు, గుంటి మల్లయ్య, చంద్రకాంత్ రావు, గుంటి మహేష్, పిడుగు జంగయ్య, ఆనంద్ చారి, పిడుగు బాను, శ్రీను, బండారి మహేష్, పోచమ్మ, భారతమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి వార్త

# పీఏసీఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*వలిగొండ ప్రభాతవార్త:*



మండలంలోని ఆరూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఆరూర్, అప్పిరెడ్డి పల్లి, చిత్తాపురం, జంగారెడ్డి పల్లి, వెంకటాపురం, గుర్నత్‌పల్లి గ్రామాలలో చైర్మనన చిట్టెడి వెంకట్ రాంరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకొని ఆర్థిక పరిపుష్టి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టెడి జన్నార్ధన్ రెడ్డి, బండారు నర్సింహా రెడ్డి, ఆవుల స్వామి, తుమ్మల శ్రీనివాస్, జినుకల దానయ్య, బుర్ర నర్సింహ, చిలకమర్రి కనకచారి, రెబ్బాసు సత్యనారాయణ, పొలెపాక చెమ్మయ్య, బైకాని ముత్యాలు, బండి రవి తదితరులు పాల్గొన్నారు.


# పీఏసీఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*వలిగొండ ప్రభాతవార్త:*





మండలంలోని ఆరూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఆరూర్, అప్పిరెడ్డి పల్లి, చిత్తాపురం, జంగారెడ్డి పల్లి, వెంకటాపురం, గుర్నత్‌పల్లి గ్రామాలలో చైర్మనన చిట్టెడి వెంకట్ రాంరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకొని ఆర్థిక పరిపుష్టి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టెడి జన్నార్ధన్ రెడ్డి, బండారు నర్సింహా రెడ్డి, ఆవుల స్వామి, తుమ్మల శ్రీనివాస్, జినుకల దానయ్య, బుర్ర నర్సింహ, చిలకమర్రి కనకచారి, రెబ్బాసు సత్యనారాయణ, పొలెపాక చెమ్మయ్య, బైకాని ముత్యాలు, బండి రవి తదితరులు పాల్గొన్నారు.


# మృతి చెందిన గ్రామపంచాయతీ కార్మికుని కుటుంబానికి ఆర్థిక చేయూత

*వలిగొండ ప్రభాతవార్త:*

వలిగొండ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికునిగా పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన పల్లెర్ల యాదయ్య కుటుంబానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆయిటిపాముల రవీంద్ర ఆదివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిఖ సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పల్లెర్ల సుధాకర్, రాంచందర్, మురళి, పనుమటి కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# ఐఎన్‌టియుసిలో చేరిన పెయింటింగ్ వర్కర్స్ నాయకులు



*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 27 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన పలువురు బిల్డింగ్ వర్కర్స్ (పెయింటింగ్) కాంగ్రెస్ నాయకులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ సమక్షంలో ఐఎన్‌టియుసి యూనియన్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించి యరగాని నాగన ్నగౌడ్ మాట్లాడుతూ కార్మికులకు ఐఎన్‌టియుసి యూనియన్ ద్వారా అన్ని రకాల లాభాలు పొందేలా కృషి చేస్తున్నామన్నారు. బిల్డ ింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ బోర్డులో 2011 నుండి అమలవుతున్న అన్ని సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి మార్పులు లేకుండా పకడ్బందీగా అమలు చేయాలన్నారు. లేబర్ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ కార్మికులకు సంక్షేమ పథకాలు పొందేందుకు అవసరమైన ఆన్‌లైన్ సేవలను ఎలాంటి ఆటంకాలు లేకుండా అందించాలన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఐటిఐ కళాశాల, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉపాధి అవకాశాలు అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఇతర యూనియన్ల నుంచి ఐఎ న్‌టియుసిలో శీలం వీరయ్య, బాబా, నాగేశ్వరరావు తదితరులు చేరగా కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నియోజవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య, చింతకాయల రాము, ఎస్‌కె.హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా, వైభవంగా మహా శివుడి రుద్రాభిషేకం

## - భారీగా హాజరైన శివ భక్తులు, ప్రజలు



*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 27 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని ఎన్‌ఎస్పీ క్యాంప్ ఆవరణలో ఆదివారం రాత్రి నిర్వహించిన మహా రుద్రాభిషేకం ఘనంగా జరిగింది. ఉదయం 6గం.లకు మేళ తాళాల, సన్నాయి వాయిద్యాలు, గుత్తికోయల గుస్సాడి నృత్య ప్రదర్శనలు, గంగిరెద్దు బసవన్నల ఆటలతో ఆశేష శివభక్తులు కోదాడ రోడ్డులోని ఆంజనేయస్వామి దేవా లయం నుండి రుద్రాక్షలతో



అలంకరించిన శివలింగాన్ని ఊరేగించారు. ఊరేగింపులో భాగంగా ప్రతి ఇంటి నుంచి స్వచ్ఛమైన శుద్ధనీరు పూజా కార్యక్రమాల కోసం సేకరిస్తూ ఊరేగింపు గాంధీపార్క్ సెంటర్ వరకు మహా రుద్రాభిషేకం నిర్వహణ కమిటి సభ్యులు, శివ భక్తులు నిర్వహించారు. అనంతరం రుద్రాభిషేకం నిర్వహించే ఎన్‌ఎస్పీ క్యాంపు ఆవరణలో భక్తులు తెచ్చిన, ఇచ్చిన శుద్ధ జలం డ్రమ్ములలో పోసి ఈ పూజా కార్య క్రమాల కోసం ప్రత్యేకంగా వచ్చిన 45మంది నాగ సాధువు లు మట్టితో (మృతిక) 8 అడుగుల పెద్ద శివలింగాన్ని ప్రత్యేకంగా స్వయంగా తయారు చేసి జల, ఫల,పుష్ప, విభూది, గంధసింధూరం, నవగ్రహ దినుసులతో పా టు మారేడు ఆకుల ద్వారా అశేష జన వాహిని మధ్య హర హర మహాదేవ శంభో శంకర అంటూ వైభవంగా కన్నుల పండువగా మహా రుద్రాభిషేక పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పూజా కార్య క్రమానికి హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని అనేక గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కన్నులారా మహారు ద్రాభిషేకం పూజలు వీక్షించారు. గతంలో ఎన్నడు లేని విధంగా మొట్ట మొదటిసారిగా లోక కళ్యాణం కోసం హుజూర్‌నగర్‌లో మహా రు ద్రాభిషేకం పేరిట శివునికి ఆధ్యాత్మిక పూజలు నిర్వహించడం పట్ల ఈ ప్రాంత భక్తులు, ప్రజలు నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మహా రుద్రాభిషేకం నిర్వ హణ కమిటి నాయకులు గజ్జి ప్రభాకర్, పొలిశెట్టి నర్సింహారావు, ఓరుగంటి నాగేశ్వరరావు, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, శ్రీమన్నారాయణ, కన్నెగుండ్ల అశోక్, గుండాశ్రీనివాస్, ఏలూరి రాంబాబు, కీతా మల్లికార్జున్, ఎడ్ల విజయ్, సుధాకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కౌన్సిలర్లు, వాస వి వనితా క్లబ్ మహిళ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

### ఘనంగా రుద్రాభిషేకం ఏర్పాట్లు......

మహా రుద్రాభిషేకం పూజా కార్యక్రమం కోసం ఎన్‌ఎస్పీ క్యాంప్ ఆవరణలో భక్తుల కోసం ఎలాంటి అసౌకర్యం కలగకుండా అయ్యప్ప, శివమాల భక్తులకు, మహిళల కోసం ప్రత్యేక గ్యాలరీలు, కుర్చీలు, అలాగే అందరు వీక్షించేందుకు ఎల్‌ఈడి స్క్రీన్స్, రాత్రివేళ అందరికీ కనిపించేందుకు ప్రత్యేకంగా ఎల్‌ఈడి లైట్లు, సౌండ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ రుద్రాభిషేకానికి 10 వేల మందికి పైగా భక్తులు హాజరు కాగా, భక్తుల కోసం నిర్వహణ కమిటి సభ్యులు మహిళ సేన కార్యకర్తల ద్వారా వారికి మంచినీళ్లు, అల్పాహారం అందించి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూశారు.

### పోలీసుల ప్రత్యేక బందోబస్తు......

మహా రుద్రాభిషేకం పూజా కార్యక్రమాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజూర్‌నగర్ సిఐ జి.చరమందరాజు, డివిజన్ పోలీస్ సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చే భక్తుల వాహనాలు కిలోమీటర్ దూరంలోనే ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూశారు. జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ మహా రు ద్రాభిషేకం కార్యక్రమాన్ని వీక్షించేందుకు వచ్చి పోలీస్ సిబ్బంది ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.



హుజూర్ నగర్ వార్త

# ఈనెల 29న మహా ధర్మయుద్ధం సభను జయప్రదం చేయండి

*నేరేడుచర్ల అక్టోబర్ 27 ప్రభాతవార్త*



ఈనెల 29న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే మహా ధర్మయుద్ధం మహా సభను జయప్ర పదం చేయాలని నేరేడుచర్ల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు య డవెల్లి అరుణ్‌కుమార్ ఆది వారం కోరారు. రిజర్వేషన్ వర్గీ కరణకు సు ప్రీంకోర్టు అ నుక రాల ంగా తీర్పు అనంతరం తెలం గాణ అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను విస్మ రించి ఎస్సీ వర్గీకరణ లేకుండానే తెలంగాణలో వేలాది ఉద్యోగాలను భర్తీ చేసి మాదిగలను నమ్మించి తీవ్రమైన అన్యాయం చేస్తున్నందున ప్రభుత్వ వైఖరికినిరసనగా ఈనెల 29న నల్లగొండలోని జె.ఎస్.ఎం.గార్డెన్‌లో ఉదయం 11గం.లకు నిర్వహించే ధర్మయుద్ధం మహాసభకు మందకృష్ణ మాదిగ హాజరవుతారని ధర్మయుద్ధం మహాసభ సదస్సుకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, అనుబంధ సంఘాలు, విద్యార్థులు, విద్యావంతులు, మేధావులు, కవులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# శ్రీసూర్యదేవునికి ఘనంగా అర్చనలు, అభిషేకములు

*మేళ్లచెరువు అక్టోబర్ 27 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేం చేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియా నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ఆదివారం సందర్భంగా శ్రీసూర్యదేవునికి సహస్రనామ అర్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, సూర్యనమస్కారములు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివ విష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, నరగిరినాథుని రంగభట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసా దాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, బొర్ర రాజగోపాలం, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు అధి క సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పోలీసుల సస్పెన్షన్ ఆర్డర్స్ వెనక్కి తీసుకోవాలి

*కేసముద్రం,అక్టోబర్27,ప్రభాతవార్త:*

తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కొరకు ప్రభుత్వానికి తమ గళం వినిపించిన పోలీసులపై విదించిన సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేశారు. పోలీసులు డిమాండ్ చేస్తున్నట్లుగా ఒకటే రాష్ట్రం, ఒకటే పోలీస్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. క్రమశిక్షణ వృత్తి నిబద్ధతకు మారుపేరుగా నిలుస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని వర్గాల ప్రజలకు రక్షణ కల్పిస్తూ ఆదర్శప్రాయంగా నిలిచే పోలీస్ వ్యవస్థలో పోలీసుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రజా ప్రభుత్వం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలీస్ అధికారులు తమ కిందిస్థాయి సిబ్బంది పట్ల వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ పోలీసుల కుటుంబ సభ్యులు కూడా రోడ్డెక్కిన పరిస్థితి విచారకరం అన్నారు. వారి డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఒకే రాష్ట్రం, ఒకే పోలీస్ విధానం అమలు చేయడానికి విశ్రాంత పోలీసు ఉన్నతాధికారులతో, న్యాయ నిపుణులతో అధ్యయనం చేయించి సమస్యను పరిష్కరించాలని విష్ణువర్ధన్ డిమాండ్ చేశారు.

# కరాటే బెల్టుల ప్రధానోత్సవం

మోత్కూర్ ప్రభాతవార్త:

స్టాండర్ట్ షిటూరియా ఇంటర్నేషనల్ కరాటే డు ఆధ్వర్యంలో ఆదివారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్టులు కరాటే గ్రాండ్ మాస్టర్ పీ.బాలరాజు ప్రారంభించారు. ఈ పోటీలలో బ్లాక్ బెల్టు సాధించిన విద్యార్థులకు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీ నరసింహారెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. కరాటే నేర్చుకోవడం ద్వారా మంచి శారీర దారుఢ్యం క్రమశిక్షణ ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందని, అలాగే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందవచ్చునని, జిల్లా రాష్ట్ర స్థాయిలో జాతీయస్థాయిలో మెడల్స్ సాధించి మోత్కూఅన ప్రాంతానికి తల్లిదండ్రులకు మీ పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు. తదనంతరం బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులకు బ్లాక్ బెల్ట్ సర్టిఫికేట్ అందించారు. బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులు మన్నే సాయికుమార్, మన్నే సిరివెన్నెల, చందా వీణ, బైరు రేణు శ్రీ, బైరు శ్రీమాన్, కే.వినయ్‌లు బ్లాక్ బెల్ట్ సాధించారు. అలాగే ఎండి.ఇషాన్ బ్రౌన్ బెల్ట్, ఎం.విమల శ్రీ, ఎం.అద్వైత, ఎం.అక్షిత పర్పుల్ బెల్ట్ సాధించారు. అలాగే సాక్షి పి.సంజయ్ తేజ, పి.విశ్వసాయి, ఏ.సాయి,



సుజత్ చంద్ర బ్లూ బెల్ట్‌లు సాధించారు. అలాగే ఎన్.సోనాక్షి, పి.అర్జున్ ఆరెంజ్ బెల్ట్ సాధించారు. అలాగే బి.శ్రీరామ్, బి.శ్రీలలిత, కే.శివ గణేష్, డి.శ్రీనిత, బి.శివకృష్ణ, పి,ఆరుష్, కే.వాసవిక్, కే.శ్రేయాన్స్, ఎం.హర్షవర్ధన్, పి.ప్రదీప్‌కుమార్, ఎస్.ప్రణీత్‌లు ఎల్లో బెల్టులు సాధించారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, సీనియర్ కరాటే మాస్టర్ అనెపు వెంకట్, సీనియర్ స్టూడెంట్స్ కనుకురాజు, బుర్ర సంతు, పురుగుల శీను, ఊరమచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

# మూసీ ప్రక్షాళన పేరుతో ప్రజాధనం దుర్వినియోగం

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మూసీ ప్రక్షాళన పేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని సీఎం రేవంత్ రెడ్డి దుర్వినియోగం చేస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని ఆయన అన్నారు. మూసీ ప్రక్షాళన పనులను అప్పటి సీఎం కేసీఆర్ ఎప్పుడో ప్రారంభించారని అన్నారు. మొగిలిపోయిన మూసీ నదిని ప్రక్షాళన చేయాలంటే కేవలం 30 కోట్లు మాత్రమే ఖర్చవుతుందని, దీనికి బదులు రాష్ట్ర ప్రభుత్వం లక్ష యాభై కోట్లు ఖర్చవుతుంది అని చెప్పి ఇతర రాష్ట్రాల కాంగ్రెస్ ఎన్నికల ఖర్చులకు సాయం అందిస్తున్నారని అన్నారు. బ్రిడ్జి పైన ప్రయాణికులకు ఇబ్బందికరంగా మూసి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం హేళనమైన చర్య అని అన్నారు. కాంగ్రెస్ నాయకుల నిర్లక్ష్యానికి స్టేజ్ తగిలి ఓ వలస కూలి యువకుడి నిండు ప్రాణం బలైందేని అన్నారు. సంతాప సూచకంగా సభను మరోచోట ఏర్పాటు చేయకుండా అక్కడే నిర్వహించడం అత్యంత బాధాకరమని తెలిపారు. మృతుడి కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ తరపున ఆయన డిమాండ్ చేశారు. బిక్కేరూ వాగులో చెక్ డ్యాంలు నిర్మించి గంధమల్ల కాల్వ ద్వారా గోదావరి జలాల అందించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంజయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేంద్రనాథ్, సింగిల్ విండో డైరెక్టర్లు పోగుల నర్సిరెడ్డి, వెల్లంల వీరస్వామి, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు జనార్ధన్ రెడ్డి, పరమేష్, అరవింద్, రమేష్, రవి, అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**-సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు**

మోత్కూర్ ప్రభాతవార్త:

వరి కోతలు ప్రారంభమై నెల రోజులు కావస్తున్న ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో తక్కువ ధరకు ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకకు విక్రయించి రైతులు నష్టపోతున్నారని, వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, కొనుగోలు చేపట్టాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మోత్కూర్‌లో సీపీఎం పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇవ్వాలని, రుణమాఫీ అందని రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు, రైతు భరోసా కూడా రైతుల ఖాతాల్లో జమ చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో




మండల కమిటీ సభ్యులు పసునూరి చంద్రారెడ్డి, దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, కురిమేటి యాదయ్య తదితరులు ఉన్నారు.

# సీపీఎం మండల మహాసభను జయప్రదం చేయండి

**-సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ**

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

నవంబర్ 5వ తేదీన భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దోతిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న సీపీఎం మండల 8వ మహాసభలో పార్టీ సభ్యులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని దోతిగూడెం గ్రామంలో సీపీఎం మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ.. ఈ మహాసభల సందర్భంగా నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకుని మండల సమగ్ర అభివృద్ధి కోసం తీసుకో పోరాటాల గురించి ఈ మహాసభలో చర్చించబోతున్నామని నర్సింహ తెలియజేశారు. ఈ మహాసభలను పోచంపల్లి ప్రాంతంలోని వివిధ గ్రామాల్లో ఉన్న సీపీఎం పార్టీ సభ్యులందరూ పాల్గొనాలని తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, మండల కమిటీ సభ్యులు నెలకంటి జంగయ్య, కలుకూరి బిక్షపతి, బొడ్డు కిషన్, పత్తి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.






# పది ఫలితాల్లో ముందుండాలి

మోత్కూర్ ప్రభాతవార్త:



బాగా చదువుకొని పదో తరగతి పరీక్షల్లో ముందుండాలని బీసీ సంక్షేమ జిల్లా అధికారి యాదయ్య అన్నారు. శనివారం రాత్రి మోత్కూర్‌లోని బీసీ బాలురు బాలికల వసతి గృహాల్లో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ.. సంక్షేమ హాస్టల్లో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని అన్నారు. విద్యార్థులు హాస్టల్‌కు అందరూ హాజరయ్యే విధంగా చూడాలని మెనూ ఖచ్చితంగా పాటించాలని యాదయ్య ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ జ్యోతి పాల్గొన్నారు.

# కొమురం భీమ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

మోత్కూర్ ప్రభాతవార్త:



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కొమురం భీమ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఆదివారం మోత్కూరులో కొమురం బీమ్ 84వ వర్ధంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి స్థానిక శ్రీకాంత్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబంలో జన్మించిన కొమురం బీమ్ తన చిన్నతనం నుంచే ఉద్యమాల లక్షణాల అలవార్చుకొని నాటి నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పేద వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం మరితపించిన గొప్ప వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, స్థానిక నాయకులు మర్రి రాము, లాధినేని సోమేశ్వర్, బోడ భాస్కర్, బండారు రవి, కె.జనార్ధన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల సస్పెన్షన్ ఆర్డర్స్ వెనక్కి తీసుకోవాలి

కేసముద్రం,అక్టోబర్27,ప్రభాతవార్త:

తమ న్యాయమైన డిమాండ్‌ల పరిష్కారం కొరకు ప్రభుత్వానికి తమ గళం వినిపించిన పోలీసులపై విధించిన సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేశారు. పోలీసులు డిమాండ్ చేస్తున్నట్లుగా ఒకటే రాష్ట్రం, ఒకటే పోలీస్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. క్రమశిక్షణ వృత్తి నిబద్ధతకు మారుపేరుగా నిలుస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని వర్గాల ప్రజలకు రక్షణ కల్పిస్తూ ఆదర్శప్రాయంగా నిలిచే పోలీస్ వ్యవస్థలో పోలీసుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రజా ప్రభుత్వం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలీస్ అధికారులు తమ కిందిస్థాయి సిబ్బంది పట్ల వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ పోలీసుల కుటుంబ సభ్యులు కూడా రోడ్డెక్కిన పరిస్థితి విచారకరం అన్నారు.

# బీటీరోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేయాలి

**-ఎమ్మెల్యేను కలిసిన**

**వెంకటాద్రిపేట గ్రామనాయకులు**

*చిల్పూరు, అక్టోబరు 27 ప్రభాతవార్త :*

బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరుతూ ఆదివారం వెంకటాద్రిపేట గ్రామ ప్రజలు కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కుడిశాల రవి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వెంకటాద్రిపేట నుంచి గుండ్లసాగరం గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరికి విన్నవించారు. వెంకటాద్రిపేట నుంచి గుండ్లసాగర్ శివారు వరకు వేసే బీటీ రోడ్డు



నిర్మాణ పనులు గత సంవత్సర కాలంగా పెండింగ్‌లో ఉండడం వల్ల రోడ్డు మరమ్మతు బాగా లేక పోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ఈవిషయమై ఎమ్మెల్యే స్పందించి మూడునెలల్లో పనులుపూర్తి చేయడానికి కాంట్రాక్టర్‌తో మాట్లాడి నిధులు పూర్తి పనులు చేపడతామని తెలిపారు. అంతేగాకుండా దేవాదుల పైపులైన్ నుంచి 80లక్షల రూపాయలతో వెంకటాద్రిపేట గ్రామ చెరువు, వడ్డేగూడెం క్రాస్‌రోడ్డు చెరువులను పూర్తిస్థాయిలో నింపి నాలుగు గ్రామాల ప్రజలకు నీళ్ల అందిస్తామని తెలిపారు. ఈసమావేశంలో ఎన్నకుస కుమార్, కందుల రఘుపతి, రమేష్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, పవన్, కనకం మధుకర్, యాకోబు ప్రసాద్, శ్రీను పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో రక్తదాన శిబిరం

*చిల్పూరు, అక్టోబరు 27 ప్రభాతవార్త :*



పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలోని మా గార్డెన్‌లో రెడ్‌క్రాస్ లయన్స్‌క్లబ్, ఏసీపీ భీమ్ శర్మ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఘన్‌పూర్, చిల్పూరు మండలం నుంచి సీఐ వేణు, రఘునాథపల్లి సీఐ శ్రీనివాస్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎస్ఐ బొల్లం వినయ్‌కుమార్, చిల్పూరు ఎస్ఐ నవీన్‌కుమార్‌తోపాటు వందకుపైగా యువకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈసందర్భంగా ఏసీపీ బీమ్‌శర్మ మాట్లాడుతూ రక్తదానం మించిన ధనం ప్రపంచంలో ఇంకోటి లేదన్నారు. రక్తదానం చేయడం వల్ల మరోజీవికి ప్రాణం అందించిన వారమవుతామన్నారు. ఈకార్యక్రమంలో రఘునాథపల్లి సీఐ శ్రీనివాస్‌రెడ్డి ఘన్‌పూర్ సీఐ వేణు, స్టేషన్‌ఘన్‌పూర్ ఎస్ఐ బొల్లం వినయ్‌కుమార్, చిల్పూరు ఎస్ఐ నవీన్‌కుమార్‌తోపాటు పోలీసు సిబ్బంది, యువకులు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలో జనగామ విద్యార్థులకు బంగారు పథకాలు

*జనగామ టౌన్, అక్టోబరు 27 ప్రభాతవార్త :*

పద్మశాలిభవన్‌లో విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో కాజీపేటలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో జనగామ జిల్లాకేంద్రానికి చెందిన విక్టరీ షోటోఖాన్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పలు పథకాలు కైవసం చేసుకున్నారని, కరాటే మాస్టర్ ఒరుగంటి సంతోష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 12సంవత్సరాల పర్పుల్ బెల్ట్ విభాగంలో ఓ అక్షిత్ మణివర్ధన్ బంగారు పథకం, ఆరెంజ్ బెల్ట్ విభాగంలో, సామ్యూల్ జాన్, జెస్సిక బంగారు పథకాలు దీక్షిత, రజత పథకం, లోహిత్ కాంస్య పథకం గెలుపొందారు. అండర్ 8సంవత్సరాల విభాగంలో శ్రీరాం సాయినిధి, వర్షిణి బంగారు పథకాలు సాధించగా అవంతిక, కృత్తిక్‌లు రజత పథకాలు సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థులను విక్టరీ షోటోఖాన్ కరాటే అకాడమీ ఇండియా చీఫ్ రంగు మల్లికార్జున్ గౌడ్ టోర్నమెంట్ ఆర్గనైజర్లు, నర్మద, విజయ్, మాస్టర్లు, సంతోష్‌కుమార్, నాగ మహేష్, రామ్మోహన్, చంటి, పాపారావు, ధనరాజ్, రవ్వశ్రీను, అన్వర్ తదితరులు అభినందించారు.



## కేబినెట్ నిర్ణయాలపట్ల ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి

*జనగామ, అక్టోబరు 27 ప్రభాతవార్త :*



డీఏ పెండింగ్‌లో ఉండగా రాష్ట్ర క్యాబినెట్ ప్రస్తుతం ఒక్క వాయిదా డీఏ మాత్రమే విడుదల చేయడం, పెండింగ్ బిల్లుల చెల్లింపు గురించి స్పష్టత ఇవ్వకపోవడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులంతా తీవ్ర అసంతృప్తితో ప్రభుత్వ సాచివేత వైఖరిని నిరసిస్తున్నారని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం పెట్టే ఖర్చులన్నీ పెడుతూనే ఉద్యోగులకు న్యాయంగా ఇవ్వాల్సిన డీఏలకు ఆర్థిక పరిస్థితి ఆటంకం అవుతుందా అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన పదిహేను రోజుల్లో బకాయిపడిన మూడు వాయిదాల డీఏ విడుదల చేస్తామని పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని, సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని, జీఓ 317బాధితులందరికీ న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అర్థంచేసుకుని గత పదినెలలుగా ప్రభుత్వంపై ఒత్తిడి చేయకుండా ఉద్యోగ ఉపాధ్యాయులు ఓపిక పట్టారు. పదినెలలు గడిచినా ఉద్యోగ ఉపాధ్యాయుల ఏ ఒక్క సమస్యపరిష్కరించలేదన్నారు. ధరల సూచీకి అనుగుణంగా ప్రతీ ఆరునెలలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం ప్రకటించబడుతుందని, గత ప్రభుత్వం మూడు వాయిదాల డీఏ బకాయి పడితే ఈ ప్రభుత్వం వచ్చాక మరో రెండు కలవగా మొత్తం అయిదు వాయిదాల డీఏ బకాయి పడింది. కనీసం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మూడు వాయిదాల డీఏ అయినా ఇప్పుడు ఇస్తారని ఉద్యోగులు ఆశగా ఎదురుచూస్తున్న సందర్భంలో కేవలం ఒక్క డీఏ మాత్రమే విడుదల చేయడం ఉద్యోగులు జీర్ణించు కోలేకపోతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే మూడు డీఏలు ప్రకటించాలని, సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న సాధారణ భవిష్యనిధి రాష్ట్ర ప్రభుత్వ సాధారణ భీమా, సంపాదిత సెలవు, వైద్యఖర్చులు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్‌చేశారు.

## పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం

*బచ్చన్నపేట, అక్టోబరు 27 ప్రభాతవార్త :*



1978 -80 సంవత్సర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన మిత్రుడు జి.నాగేశ్వర్ అకాల మరణంపట్ల చింతిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు తోటి మిత్రులు అందరూ ప్రగాఢ సాను భూతి తెలియచేశారు. ఈసందర్భంగా అందరూ కలిసి రూ.45,350లను ఆర్థికసాయంగా అందచేశారు. ఈ.ప్రతాప్‌రెడ్డి, ఎం.వెంకటయ్య, పి.ఆంజనేయులు, డా.కె.ప్రభాకర్, కె.రాజేశం, రమేష్, దొంకరయ్య, పి.వెంకటేశం, డి.భిక్షపతి, రామ్మూర్తి, ఏకనాథం, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరంను విజయవంతం చేయండి

*నేలకొండపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:*



పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పోలీసుశాఖ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం ఈ నెల 29వ తేదీననేలకొండపల్లి నందు నిర్వహించనున్న రక్తదాన శిబిరంను విజయవంతం చేయాలని నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ ఆదివారం విలేకరులకు తెలిపారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి తలసేమియా వ్యాధిగ్రస్తులకు ప్రాణదానం చేయాలని ఆయన కోరారు.

## భక్తరామదాసు మందిరంలో చెన్నై భక్తబృందం భజనలు

*నేలకొండపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:*



చెన్నైకు చెందిన శ్రీమాన్ శ్రీనివాసరామానుజం భక్తబృందం ప్రతినిధి వెంకటవర్ధన్ ఆధ్వర్యంలో దాదాపు 50మంది భక్తులు ఆదివారం నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరం నందు శ్రీరామదాసు కీర్తనలు, భజనలు అత్యంత భక్తి పారవశ్యంతో ఆలపించారు. ప్రతి ఏడాది భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీరామదాసు కీర్తనలు, భజనలు చేస్తుంటామని భక్తబృందం ప్రతినిధి వెంకటవర్ధన్ చెప్పారు. దీంట్లో భాగంగానే గత రెండు రోజులుగా భద్రాచలంలో కీర్తనలు, భజనలు చేసిన తర్వాత నేడు భక్తరామదాసు జన్మస్థలమైన నేలకొండపల్లి లోని శ్రీభక్తరామదాసు ధ్యాన మందిరంను సందర్శించి కీర్తనలు, భజనలు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తరామదాసు ధ్యాన మందిరం అర్చకులు సౌమిత్రి రమేష్ పాల్గొన్నారు.

## అంతర్గత రోడ్లు అభివృద్ధి చేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 27 :*




మండలంలో అనేక గ్రామాల్లో అంతర్గత రోడ్లు అభివృద్ధి చేయాలని, విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని సీపీఎం మణుగూరు మండల కార్యదర్శి కొడిశాల రాములు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలం బోడెపూడి నగర్‌లో నిర్వహించిన సీపీఎం కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని అన్నారు. ముత్యాలమ్మనగర్, బోడెపూడి నగర్, సంతోష్‌నగర్ గ్రామాల్లో అంతర్గత రోడ్లు లేక వీధి లైట్లు, మంచినీటి వసతి లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. అయినప్పటికీ అధికారులు ప్రజాసమస్యలు పట్టించు కోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించ కపోతే పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో సత్రపల్లి సాంబశివరావు, కొరివి బసవయ్య, లెనిన్‌బాబు, బొల్లం రాజు, తోట పద్మ, నర్సింహారావు, ఖతీజాభేగం, గౌరి, జ్యోతి, ఫాతిమా, కోటయ్య, భద్రమ్మ, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి శ్రీధర్‌బాబుచే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**మంథని - ప్రభాతవార్త:** మంథని సింగిల్‌విండో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను నేడు రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించనున్నారని సింగిల్‌విండో చైర్మన్‌కొత్త శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదేవిధంగా మంథని ఎంఎంసి కేంద్రంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి పాలకవర్గం సభ్యులు, అధికారులు పాల్గొనాలని ఆయన కోరారు.

# దినదిన గండం

## ..శిథిలావస్థకు ప్రాథమిక పాఠశాల భవనం

### ...భవనం శ్లాబ్‌నుండి పడుతున్న పెచ్చులు

### ..ఆంధోళనలో ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు


### ..నూతన భవనం నిర్మించాలని వేడుకోలు

*మోతె,27అక్టోబర్,(ప్రభాతవార్త:*

మండలంలోని హుస్సేనాబాద్ గ్రామంలో చెట్ల గుట్ట ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది.దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ ప్రభుత్వ భవనం పూర్తిగా దెబ్బతిన్నది.1నుండి 5 తరగతుల విద్యార్థులు ఈ శిథిల భవనాల్లోనే భయపడుతూనే చదువుకోవాల్సిన దుస్థితి దాపురించింది.ఏళ్ల క్రితం నిర్మించిన ఈ భవనం శ్లాబ్ పెచ్చులు ఊడి పడిపోతున్నాయి.భవనం గోడలు బీటలువారిపోతున్నాయి.పాఠశాల చుట్టూ ప్రహరీగోడ లేక కిటికీలు పూర్తిగా దెబ్బతినడంతో విషసర్పాలు తరగతి గదుల్లోకి రావడంతో విద్యార్థులు,ఉపాధ్యాయులు భయాంధోళనకు గురవుతున్నారు.వర్షం కురిసినప్పుడల్లా గదుల్లోకి నీరుచేరుతుందని ఉపాద్యాయులు ,విద్యార్థులు చెబుతున్నారు.



వర్షం పడినప్పుడల్లా నానిపోయిన స్లాబ్ పెచ్చులు ఉడిపోయి విద్యార్థుల మీద పడుతున్నాయని బిక్కుబిక్కుమంటూ తరగతులు నిర్వహిస్తున్నామని ఉపాద్యాయులు చెబుతున్నారు.భవనం దుస్థితి అధ్వాన్నంగా ఉండటంతో తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపండంలేదని ఉపాద్యాయులు అంటున్నారు.ఈ భవనం మరమ్మత్తులు చేసినా ఉపయోగం ఉండదని,కొత్త భవనాలను నిర్మించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. పలుమార్లు ఈ గ్రామ సందర్శనకు వచ్చిన పాలకులు, అధికారులకు భవనాల దుస్థితి తెలియజేసినా పట్టించుకోలేదని వారు ఆవేధన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన భవనం నిర్మించాలని ఉపాద్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు కోరుతున్నారు.



# ఎర్రవరం రహదారిని విస్తరించరూ....

### - ఇరుకైన రద్దీ రహదారితో ఇబ్బందులు పడుతున్న భక్తులు, గ్రామీణ ప్రజలు

### - డబల్ రోడ్డు నిర్మాణం చేస్తే తీరనున్న ట్రాఫిక్ ఇబ్బందులు

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 27 ప్రభాతవార్త*

దేశంలోనే పవిత్ర పుణ్యక్షేత్రంగా ప్రచారం పొంది నిత్యం వేలాది మంది భక్తులు దర్శనం చేసుకునే ప్రముఖ దేవాలయమైన ఎర్రవరం లక్ష్మీనరసింహస్వామి ఆలయ ం కు వెళ్లే హుజూర్‌నగర్- ఎర్రవరం రహదారి ఇరుకుగా, గుంతలమయంగా మారి ప్రయాణించే భక్తులు, వివిధ గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత కొంతకాలంగా పవిత్ర క్షేత్రంగా ప్రసిద్ధి చెంది దేశంలోని వివిధ రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి నిత్యం భక్తులు వేలాది సంఖ్యలో ఎర్రవరం గ్రామంలో ఉన్న లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వస్తుండటంతో ఈ రహదారి ప్రతిరోజు అనేక రకాల వాహనాల రాకపోకలతో రద్దీగా మారింది. హైద్రాబాద్, దేవరకొండ, నల్లగొండ, సూ

ర్యాపేట, విజయవాడ, ఖమ్మం తదితర ప్రాంతాల నుంచి ఈ ఎర్రవరంలో ఉన్న లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున ఆర్టీసి బస్సులు, ప్రైవేట్, సొంత వాహనాల ద్వారా వస్తూ పోతు ఉన్నారు. అయితే భక్తులు ఈ దేవాలయానికి రావడానికి ఒక మార్గం కోదాడ నుంచి మేళ్లచెరువు వెళ్లే రహదారి ఉండగా మరొక ప్రధాన రహదారి హుజూర్‌నగర్ నుంచి వెళ్లే దారే ప్రధాన మార్గంగా ఉంది. దీంతో హుజూర్‌నగర్ రాజీవ్‌గాంధీ సెంటర్ నుంచి ఎన్‌ఎస్పీ కెనాల్ బ్రిడ్జితో (మేళ్లచెరువు బైపాస్)పాటు బైపాస్ నుంచి ఎర్రవరం వెళ్లే దారి నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. హుజూర్‌నగర్ నుంచి ఎర్రవరం వెళ్లే రహదారి

మొత్తం 8.2 కిలో మీటర్లు వరకు ఉండగా ఇందులో ఒక కిలోమీటర్ బైపాస్ రోడ్డు మాత్రమే డబల్ రోడ్డుగా ఉంది. మిగిలిన హుజూర్‌నగర్ పట్టణం నుంచి ఎన్‌ఎస్పీ కెనాల్ వరకు తిరిగి బైపాస్ రోడ్డు నుంచి వివిధ గ్రామాల మీదుగా ఎర్రవరంకు వెళ్లే మొత్తం 7 కిలోమీటర్ల రహదారి కేవలం ఒక వాహనం మాత్రమే వెళ్లే సింగిల్ రోడ్డుగా ఉండటం వల్ల వచ్చీ పోయే వాహనాలకు ఈ రహదారిలో నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తున్నాయి. ముఖ్యంగా వ్యవసాయ పనులు పూర్తయిన తర్వాత ధాన్యం ట్రాక్టర్లు, లారీలు ఈ రోడ్డు గుండా వచ్చే సమయంలో ఎదురుగా వచ్చే భక్తుల, ప్రయాణీకుల వాహనాలు పోయేందుకు దారి లేక వాహన దారు లు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అసలే ఇరుకుగా ఉన్న ఈ రహదారి ఇరుపక్కలా కొంత మంది రైతుల కబ్జాలపాలు కావడంతో రహదారి కుంచించుపోయి మరింత ఇరుకైన రహదారిగా మారి ఇబ్బందులు ఎక్కువైతున్నాయి. ప్రసిద్ధిగాంచిన ఎర్రవరం లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి వేలాదిగా భక్తులు వాహనాలతో వివిధ ప్రాంతాల నుంచి వస్తూ పోతుండటంతో ఈ రహదారి రద్దీగా మారిందని స్థానిక మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపి రహదారిని విస్తరించాలని సమీప గ్రామాల ప్రజలు, భక్తులు కోరుతున్నారు.



# క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### -ఏసీపీ కొత్త కిషన్ రావు

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయాల ఉమ్మడి నల్లగొండ జిల్లా 14 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల విద్యార్థులకు క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఏసీపీ కొత్త కిషన్ రావు మాట్లాడుతూ.. విద్యార్థులకు క్రీడలు శారీరక దారుఢ్యముతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, విద్యతోపాటు క్రీడలు కూడా విద్యార్థులను ఉన్నత శిఖరాలు సాధించడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఎస్ఓఈ స్కూల్ ప్రిన్సిపల్ వీరమల్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. క్రీడల ద్వారా విద్యార్థులలో పట్టుదల చురుకుదనం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓఈ వైస్ ప్రిన్సిపల్ ఝాన్సీ రెడ్డి, జ్యోతిభా పూలే పాఠశాలల, కళాశాలల నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా ప్రారంభమైన జిల్లాస్థాయి బాలబాలికల క్రీడలు

### -విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి: ఎమ్మెల్యే బిఎల్‌అర్

*మిర్యాలగూడ, అక్టోబర్ 27 ప్రభాతవార్త*

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) అన్నారు.మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్‌లో దామరచర్ల బిసి గురుకుల పాఠశాలలో జరుగుతున్న జిల్లాస్థాయి అండర్-19, అండర్-14బాలికల వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలను అదివారం ప్రారంభించి మాట్లాడారు. క్రీడల నిర్వహణతో విద్యార్థుల్లో శారీరక దారుఢ్యం పెరుగుతుందన్నారు.క్రీడల్లో రాణించే విద్యారులకు భవిష్యత్‌లో ఉద్యోగ అవకాశాలకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. విద్యార్థులకు విద్య ప్రమాణాలతో పాటు అటలలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పాఠశాలలో సమస్యలుంటే తన దృష్టికి తీసుకరావాలన్నారు. మిర్యాలగూడ గురుకుల పాఠశాలను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్‌సిఓ సంధ్య, ప్రిన్సిపల్ ఉమాదేవి, వైస్ ప్రిన్సిపల్ సరిత, పిడి ఇందిరారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సజ్జల రవీందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, చిలుకూరి సత్యనారాయణ, బాలు, మాజీ ఎంపిపి ఎస్‌కె జిందా. టిడబ్ల్యు అనూష, నాగలక్ష్మి, సరిత, పిఇటి శాంతి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

